# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## రాష్ట్రానికి అండగా ఉండండి

- ప్రధానికి ఎంపీల వినతి

5

## డీఎస్సీ ఫలితాలు విడుదల

# కార్గో హ్యాండ్లింగ్‌కు లాజిస్టిక్స్ కార్పొరేషన్



- ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు
- సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు
- మరిన్ని పెట్టుబడులకు మారిటైం పాలసీలో మార్పులు
- పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా..

# 15 నుంచి 700 సేవలు




- నియోజకవర్గాల్లో సమస్యలపైనా శాస్త్రీయ విశ్లేషణ
- నవంబరు కల్లా డేటా లేక్ పూర్తి
- డ్రోన్లను పెద్దఎత్తున వినియోగించుకోవాలి
- పురుగుమందులు, ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని ఉపయోగించుకోవాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు
- అవేర్ 2.0 వెర్షన్ ఆవిష్కరించిన సీఎం

2



## మువ్వన్నెల జెండా

# ఓ ఉద్వేగం, స్ఫూర్తి

- నేషన్ ఫస్ట్ అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలి
- జాతీయ పతాకాన్ని రూపొందించింది తెలుగువారు కావడం గర్వకారణం
- మోదీ రూపంలో దేశానికి సమర్థ నాయకత్వం
- భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు, గుడ్ ఎకానమీ
- మోదీ నాయకత్వంలో త్వరలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడాలి
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

3



## రాజధానికి విరాళం

అమరావతి (చైతన్యరథం): నరసరావుపేటకు చెందిన కాసా నాగేంద్రమ్మ అనే వృద్ధురాలు రాజధాని అమరావతి నిర్మాణానికి విరాళం అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సోమవారం సచివాలయంలో కలిసిన నాగేంద్రమ్మ రూ.2,00,116 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నాగేంద్రమ్మకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, నేతలు ఉన్నారు.

## ఉచిత బస్సు ఓర్వలేక.. దుష్ప్రచారం

- జగన్‌పై మంత్రి మండిపల్లి మండిపాటు
- 74 శాతం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు
- మహిళల భద్రతకు బస్సుల్లో సీసీ కెమెరాలు, సిబ్బంది పెంపు

4

## పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం..

# రూ.100 కోట్ల ఖర్చు

- అవినీతి సొమ్ము కుమ్మరిస్తున్న జగన్
- అధికారులకు ప్రలోభాలు, బెదిరింపులు
- ఎన్నిచేసినా ప్రజలు మా వైపే
- పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

4

## పులివెందులలో ఓటమి భయంతో

# మతిలేని విమర్శలు

- జగన్‌పై హెూంమంత్రి వంగలపూడి అనిత ధ్వజం
- అక్కడ తొలిసారి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు
- విలువల గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు
- నిబంధనలపై అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు

5

## 2023 ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ లోనూ

# వైకాపా ఓటింగ్ 50% నుండి 34% పడిపోయింది నిజంకాదా?

అవినీతి పుత్రిక సాక్షి ఉద్యోగి వర్థెల్లి మురళి కుతర్కం - 28

- ఒంటరిగానే టీడీపీ 3 ఎమ్మెల్సీల్ని భారీ మెజారిటీతో గెలిచింది నిజంకాదా?
- 2024 అసెంబ్లీ ఓటమిపై జగన్ ఆత్మవిమర్శ చేసుకోక ఈవీఎంల పైకి నెట్టడం ఆత్మస్తుతి పరనింద కాదా!
- ఒంటరిగానే ఎమ్మెల్సీలు గెలిచిన టీడీపీ... కూటమిగా అసెంబ్లీలో గెలవడం సహజం కాదా!
- జగన్‌కు ఎందుకు ఓట్లు వేస్తారు? విషపూరిత మద్యంతో కోటి కుటుంబాల్ని కొల్లగొట్టినందుకు ఓట్లు వేస్తారా?
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ. లక్ష కోట్లు దారి మళ్లించినందుకు ఓట్లు వేస్తారా?
- నవరత్నాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు కొట్టేసి... నవమోసాలు చేసినందుకు ఓట్లు వేస్తారా?
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ఫ్రీ హెూల్డ్ పేరుతో లక్షల ఎకరాలు కబ్జాలు చేసినందుకు ఓట్లు వేస్తారా?
- మెగా డీఎస్సీపై మాట తప్పి ఒక్క డీఎస్సీ కూడా జరపనందుకు ఓట్లు వేస్తారా?
- ఉద్యోగుల జీతాలు కోత కోసి.. వారి పొదుపు సొమ్ము కాజేసినందుకు ఓట్లు వేస్తారా?
- లక్షల కోట్ల దోపిడీ కోసం ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం తెచ్చినందుకు ఓట్లు వేస్తారా?

- వివరాలు 4లో..

# కార్గో హ్యాండ్లింగ్‌కు లాజిస్టిక్స్ కార్పొరేషన్

- ఎకనమిక్ హబ్‌గా పోర్టులు-ఎయిర్ పోర్టులు
- సరుకు రవాణా మార్గాలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు
- మరిన్ని పెట్టుబడులకు మారిటైం పాలసీలో మార్పులు
- పరిశ్రమలు, మౌలిక సదుపాయాల సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): ఏపీతో పాటు పొరుగు రాష్ట్రాల సరకు రవాణాను నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైలు, అంతర్గత జల రవాణా మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలని ముఖ్యమంత్రి సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివృద్ధి, మారిటైం పాలసీలో తీసుకురావాల్సిన మార్పులు, లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 పోర్టులు, మరిన్ని ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామన్నారు. ఆపరేషనల్‌గా ఉన్న పోర్టులు, ఎయిర్ పోర్టుల నుంచి పెద్ద ఎత్తున కార్యకలాపాలు జరుగుతున్నాయి. ప్రతి పోర్టు, ఎయిర్ పోర్టుల సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.

ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేయాలి. దీనివల్ల కొత్తగా మరిన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. తద్వారా సంపద సృష్టి జరుగుతుంది. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో..ఏ విధంగా చేయగలమనే అంశాలపై బ్లూ ప్రింట్ సిద్ధం చేసుకోవాలి. ఇదే సమయంలో సరుకు రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలి. రోడ్డు, రైలు, ఎయిర్ కార్గో, ఇన్‌ల్యాండ్, మారిటైమ్ కార్గోలకు ఏపీనే కేంద్రంగా ఉండాలి. ఉత్తర-దక్షిణాది రాష్ట్రాలకు వెళ్లాలంటే ఏపీనే కేంద్రం. ఇలాంటి పరిస్థితుల్లో ఏపీలో అన్ని రకాల సరుకు రవాణా మార్గాలు అందుబాటులో ఉంటే...అభివృద్ధి వేగంగా జరుగుతుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులకు అనుసంధానంగా నేషనల్ హైవే కనెక్టివిటీ, రైల్ కనెక్టివిటీ ఉండేలా చూసుకోవాలి. రోడ్లపై ఎక్కడా గుంతలు లేకుండా ఉండాలి. అలాగే ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ కనెక్టివిటీ కూడా ఉంటే...రాష్ట్రం నుంచే సరుకు రవాణా ఎక్కువగా జరుగుతుంది. కేంద్రం వద్ద నేషనల్ హైవేలకు, రైల్వేలకు నిధుల కొరత లేదు. మనం ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతిపాదనలు పంపితే నిధులు ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు.

## మౌలిక సదుపాయాల చోదక శక్తిగా..

రాష్ట్రంలో వివిధ మార్గాల ద్వారా చేపట్టే సరకు రవాణాను సమర్ధంగా నిర్వహించేందుకు లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పోర్టులు, ఎయిర్ పోర్టుల సమీపంలో శాటిలైట్ టౌన్ షిప్పుల అభివృద్ధికి అవసరమైన సంస్థలను గుర్తించి పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలి. లాజిస్టిక్ కార్పొరేషన్ అనేది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్ మాదిరిగా ఉండాలి. ఇదే తరహాలో 175 నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసుకుంటున్న ఎంఎస్ఎంఈ పార్కుల వద్ద కూడా శాటిలైట్ టౌన్ షిప్పులను అభివృద్ధి చేసేలా ప్రణాళికలు చేయాలి. కుప్పం, దగదర్తి విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించిన పనులను వేగవంతం చేయాలి. అనుకున్న సమయానికి భూసేకరణ పూర్తి చేసి పనులు మొదలు పెట్టాలి. ఈ ఎయిర్ పోర్టులను నేషనల్ హైవేలను కలిపేలా అంతర్గత రోడ్ల నిర్మాణం ఉండాలి. అవసరమైతే వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా దీనిని చేపట్టాలని సీఎం చెప్పారు.

## మారిటైం పాలసీలో మార్పులు

పెట్టుబడులను మరింతగా ఆకర్షించేందుకు వీలుగా మారిటైమ్ విధానంలో మార్పులు చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. పోర్టులు, టెర్మినల్స్, షిప్ బిల్డింగ్ యూనిట్లు, అంతర్గత జల రవాణా మార్గాలు, క్రూయిజ్ టెర్మినళ్ల ఏర్పాటుకు మార్గం సుగమం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు చేసుకోవాలని అధికారులు చెప్పటంతో ఈ మేరకు అవసరమైన మార్పులు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. అలాగే షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం కోసం మచిలీపట్నం, మూలపేట, చినగంజాం వంటి ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్ యూనిట్ల ఏర్పాటుకు కొన్ని సంస్థలు ముందుకు వచ్చాయని అధికారులు తెలిపారు. దీనిపై సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో షిప్ బిల్డింగ్ యూనిట్లు ఎన్ని చోట్ల ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటుందో చూడాలన్నారు.

పోర్టుల నిర్మాణం, షిప్ బిల్డింగ్ యూనిట్ల నిర్మాణం చేసే సమయంలో స్థానిక మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా చూడాలి. మత్స్య కారులకు సంబంధించిన పనిముట్లు, పరికరాలను పెట్టుకోవడానికి వీలు కల్పించేలా ఉండాలి. కంటైనర్ పోర్టుల ఏర్పాటు, అభివృద్ధిపై మీద మరింత దృష్టి పెట్టాలి. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల కంటైనర్ పోర్టు తమిళనాడుకు వెళ్లిపోయింది. అలాంటి పరిస్థితులు రాకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా.. 15 నుంచి 700 సేవలు

- నియోజకవర్గాల్లో సమస్యలపైనా శాస్త్రీయ విశ్లేషణ
- నవంబరు కల్లా డేటా లేక్ పూర్తి
- డ్రోన్లను పెద్దఎత్తున వినియోగించుకోవాలి
- పురుగుమందులు, ఎరువుల వినియోగం తగ్గేలా టెక్నాలజీని ఉపయోగించుకోవాలి
- ఆర్టీజీఎస్‌పై సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అవేర్ 2.0 వెర్షన్ ఆవిష్కరించిన సీఎం

అమరావతి(చైతన్యరథం): ఈనెల 15వ తేదీ నుంచి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 700రకాల ప్రభుత్వ సేవలను పౌరులకు అందించనున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ(ఆర్టీజీఎస్) కేంద్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్శించి, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌లో సేవలు పొందడంలో పౌరులకు ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సంబంధిత శాఖలను సంసిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వకార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పౌరులు వాట్సాప్ ద్వారానే సేవలు పొందవచ్చని,దీనిపై పౌరులకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించుకునే వారి శాతం మరింత పెరగాలన్నారు.



## అవేర్ 2.0 వెర్షన్ ఆవిష్కరణ

ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లోని అవేర్ విభాగం రూపొందించిన అవేర్ 2.0వెర్షన్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. రాష్ట్రంలో వర్షపాతాన్ని ముందుగానే ఈ విధానం ద్వారా అంచనా వేయొచ్చు అన్నారు. నదుల్లోకి పరివాహక ప్రాంతాల నుంచి ఏ సమయంలో ఎంత పరిమాణంలో వర్షపు నీరు వస్తుంది, కురిసిన వర్షం భూమిలోకి ఎంతమేర ఇంకుతోంది, వర్షపు నీటిని సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలనే దానిపైన రియల్ టైమ్ డేటా విశ్లేషణ చేసి సంబంధిత శాఖలను ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాల్లో చెరువుల పరిస్థితి కూడా ఎప్పటికప్పుడు తెలుసుకునే సదుపాయం ఉంది కాబట్టి నీటి కరవు లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సీసీ కెమెరాలను ఉపయోగించుకుని రియల్ టైమ్‌లో విశ్లేషించుకుని శాంతిభద్రతల పర్యవేక్షణకు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. వీటిని కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలు, శాంతిభద్రతల పర్యవేక్షణకే కాకుండా వరదలు,తుపాన్లవంటి సమయంలో రోడ్లపై ఎక్కడెక్కడ వర్షపు నీరు, వరద నీరు నిలిచిపోయింది తదితర అంశాలు పరిశీలించి ఎప్పటికప్పుడు ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిన పౌరులకు వాట్సాప్ ద్వారా వాళ్లు ఎలా ఉల్లంఘనకు పాల్పడింది వీడియోలు పంపి వారికి తెలియజేసి, తదుపరి అలాంటి ఉల్లంఘనలకు పాల్పడకుండా చైతన్యవంతం చేయాలన్నారు.

## వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పెంచాలి

రాష్ట్రంలో డ్రోన్ సేవలు విస్తృతంగా అందేలా డ్రోన్ కార్పొరేషన్ పనిచేయాలని సీఎం అన్నారు. ప్రస్తుతం డ్రోన్ల ద్వారా 45 యూజ్ కేసెస్ సిద్ధంగా ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. దీనిపైన సీఎం స్పందిస్తూ వ్యవసాయరంగంలో డ్రోన్ల వినియోగం పెరిగేలా చూడాలన్నారు. పురుగు మందుల వినియోగం గణనీయంగా తగ్గించడానికి రైతులు డ్రోన్లు ఉపయోగించుకునేలా చేయాలని చెప్పారు. అంటు వ్యాధుల నివారణకు, దోమల వ్యాప్తిని అరికట్టడానికి డ్రోన్లను విరివిగా వినియోగించుకోవాలన్నారు. డ్రోన్ సిటీ నిర్మాణ పనుల వేగవంతం చేయాలని కోరారు.

## డేటా లేక్ తో సత్ఫలితాలు

ఆర్టీజీఎస్ డేటా లేక్ పనులు నవంబరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ డేటాను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఎక్కువగా ఉపయోగించుకోవాలని చెప్పారు. మన వద్ద ఉన్న డేటాతో ఆయా శాఖలు ఏమేం కావాలని కోరుకుంటున్నాయో ఆయా శాఖల అధికారులు, కార్యదర్శులతో చర్చించి ఆ దిశగా యూజ్ కేసెస్ రూపొందించేలా ఆర్టీజీఎస్ పనిచేయాలన్నారు. ఈ-క్రాప్ డేటాను, ఆయా ప్రాంతాల్లో భూసార డేటాను అనుసంధానించుకుని విశ్లేషించి, ఆయా ప్రాంతాల్లో రైతులు ఎరువులు తక్కువగా వినియోగించుకునేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాలున్నాయని, ఆయా నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనుల గురించి కూడా ఒక శాస్త్రీయ విశ్లేషణ ఉండాలన్నారు. ఆర్టీజీఎస్ పనితీరు, ప్రగతి గురించి ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, డిప్యూటీ సీఈఓ ఎం మాధురి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ముప్పన్నెల జెండా ఓ ఉద్వేగం, ఓ స్ఫూర్తి

- నేషన్ ఫస్ట్ అనే భావన ప్రతి ఒక్కరిలో రావాలి
- జాతీయ పతాకాన్ని రూపొందించింది తెలుగువారు కావడం గర్వకారణం
- మోదీ రూపంలో దేశానికి సమర్ధ నాయకత్వం
- భారత్‌ది డెడ్ ఎకానమీ కాదు, గుడ్ ఎకానమీ
- మోదీ నాయకత్వంలో త్వరలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ప్రతి ఇల్లు, ప్రతి కార్యాలయంపై జాతీయ జెండా రెపరెపలాడాలి
- హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు





విజయవాడ (చైతన్యరథం): కుల, మత, ప్రాంత, భాషా భేదం లేకుండా దేశమంతా ఒకటే అనే జాతీయ భావన పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తిరంగా అంటే కేవలం ఇంటిపై జెండా ఎగరేయడం కాదని, దేశభక్తిని పెంచే సంకల్పమన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ముందుగా జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పింగళి వెంకయ్య జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...గతంలో ఈ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అనేక కార్యక్రమాలకు తాను హాజరయ్యానని, కానీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనసు పులకరిస్తుందో, ఏ జెండా చూస్తే దేశం యావత్తు గర్వంగా తలెత్తుకుంటుందో, ఏ జెండా చూస్తే ఉద్వేగం కలుగుతుందో అదే ముప్పన్నెల జెండా' అన్నారు.

### పింగళి తెలుగువారు కావడం గర్వకారణం

ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జాతీయ జెండాను మన తెలుగు వ్యక్తి పింగళి వెంకయ్య రూపొందించడం మనందరికీ గర్వకారణం. జెండా అంటే కేవలం ఒక వస్త్రం కాదు. మన దేశ గౌరవం. జాతీయ జెండా చూడగానే మనందరిలో ఉద్వేగం, దేశభక్తి కలుగుతుంది. ఎందరో మహానుభావులు తెలుగునేలపై జన్మించారు. వారి పోరాటపటిమతో మనలో జాతీయస్ఫూర్తిని రగిలించారు. 1857లో ప్రథమ స్వాతంత్ర్య పోరాటం జరగ్గా అంతకముందే బ్రిటీష్ వారిపై తెలుగు వారు పోరాటం చేశారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు, తుపాకీ గుళ్లకు గుండె చూపించిన టంగుటూరి, గొట్టిపాటి బ్రహ్మయ్య, సర్దార్ గౌతు లచ్చన్న, దుగ్గిరాల గోపాల కృష్ణయ్య వంటి స్వాతంత్ర్య సమరయోధులు తెలుగు గడ్డపై పుట్టడం మన అదృష్టం అని సీఎం చంద్రబాబు అన్నారు.

### దేశం ఎవరికీ తలవంచదు

దేశ సమగ్రత విషయంలో భారత్ ఎవరికీ తలవంచదు. దేశ క్షేమం, భద్రత విషయంలో మనమంతా ఒకటే. కార్గిల్ యుద్ధం, పహల్గామ్ ఘటన జరిగినప్పుడు దేశ ప్రజానీకం ఒక్క తాటిపై నిలిచింది. నేడు ఉన్నది దృఢమైన భారతదేశం. విశ్వగురువుగా అవతరిస్తున్న భారతదేశం. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదానికి గట్టిగా బదులిచ్చాం. ఉగ్రవాదుల గుండెల్లో సైనికులు రైళ్లు పరుగెత్తించారు. ఉగ్రవాదంపై అలుపెరుగని పోరాటం చేస్తున్న మన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



### భారత్‌ది గుడ్ ఎకానమీ

ప్రధాని మోదీ రూపంలో మన దేశానికి సమర్థవంతమైన నాయకత్వం లభించింది. ఒకప్పుడు మనది పేద దేశం అనేవాళ్లు. 11 ఏళ్ల మోదీ పాలనలో 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2028కి 3వ స్థానానికి చేరుతుంది. 2047లో వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునే నాటికి ప్రపంచంలోనే శక్తివంతంగా మనదేశం నిలుస్తుంది. 2047 నాటికి దేశంలో ఏపీ నెంబర్ వన్ రాష్ట్రం కావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మనది డెడ్ ఎకానమీ అన్నారు. ఎవరిది డెడ్ ఎకానమీనో భవిష్యత్ నిర్ణయిస్తుంది. మనపై సుంకాలు వేయడం తాత్కాలికమే. మనది గుడ్ ఎకానమీ. మన భారతీయుల సేవలు ప్రపంచానికి చాలా అవసరం. తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు 1991లో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. 1995లో ఐటీ విప్లవం వచ్చింది. దాన్ని మనం అందిపుచ్చుకుని ముందుకెళ్లాం. ఐటీని ప్రమోట్ చేసేందుకు హైదరాబాద్‌లో హైటెక్ సిటీ కట్టాం. నేడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ తీసుకొస్తున్నాం. యువత ఎక్కువగా ఉండే దేశం మనది. అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని స్థిరమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళదామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.










చైతన్యరథం

## 2023 ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ లోనూ

# వైకాపా ఓటింగ్ 50% నుండి 34% పడిపోయింది నిజంకాదా?

10.8.2025 వ తేది ఆదివారం సాక్షి ఎడిట్ పేజీలో షరా మామూలుగా ఆత్మస్తుతి పరనిందతో వర్ధెల్లి మురళి మరో వ్యాసం రాశారు. అందులో 2024లో జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఒక ప్రహసనమని ప్రజా తీర్పుని అవమానించారు. ఈవీఎంల పనితీరుపై నిందలు వేశారు.

2023 మే నెలలో పేపర్ బ్యాలెట్ ద్వారా జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి 30 శాతం మాత్రమే ఓట్లు వచ్చాయి. వైకాపాకు బాగా పట్టు ఉందనుకున్న తూర్పు రాయలసీమలోనూ వైకాపా ఓటింగ్ 34 శాతానికి పడిపోయింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 50 శాతం ఓట్లు పొందిన వైకాపా 2023 ఎంఎల్సీ ఎన్నికల నాటికి 16 శాతం ఓట్లు కోల్పోయి 34 శాతానికి పడిపోయింది. జగన్, పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమ రాయలసీమలోనూ వైకాపా ఓడిపోయింది. ఈ మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో 106 అసెంబ్లీ నియోజకవర్గాలు వున్నాయి. ఆనాడు జగన్ అధికారంలో ఉండి అనేక నిర్బంధాలు పెట్టినా ఒంటరిగానే టీడీపీ మూడు ఎమ్మెల్సీ స్థానాలు భారీ మెజార్టీతో గెలుచుకుంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల స్థానంలో అయితే వైకాపా ఓటింగ్ 50 శాతం నుంచి 30 శాతానికి తగ్గింది.. అంటే 20 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయింది. ఈ ఎన్నికలు ఈవీఎంల ద్వారా కాకుండా పేపరు బ్యాలెట్ ద్వారానే జరిగాయి. 2023 మే లో పేపరు బ్యాలెట్ ద్వారా భారీ మెజారిటీతో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలిచిన టీడీపీ... 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా భారీ మెజారిటీతో గెలవడం సహజం కాదా? 2024 అసెంబ్లీ పోస్ట్ పోల్ కే కే సర్వేలో కూటమి 161 సీట్లతో గెలుస్తుందని ప్రకటించింది. జగన్ దోపిడీ, విధ్వంస పాలనలో ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేని భయానక స్థితి సృష్టించారు. విషపూరిత మద్యం పోసి కోటి కుటుంబాల ఇళ్లు, వళ్లు గుల్ల చేశారు. ప్రజాకంటక పాలనపై నిశ్శబ్ద విప్లవంతో వైకాపా 11 సీట్లకు కుదింపబడింది. ఇదీ అసలు నిజం

జగన్‌బాబా 40 దొంగలు కూడా వారి ఓటమికి సరైన గుణపాఠాలు నేర్చుకోకుండా ఆత్మస్తుతి పరనిందకు పాల్పడుతున్నారు. 2029లో అధికారానికొచ్చి రప్పా.. రప్పా నరుకుతామని తమ మాఫియా నైజాన్ని వెళ్ళగక్కుతున్నారు. రప్పా...రప్పా నరికిన వైఎస్ రాజారెడ్డి ఏమయ్యారు? పరిటాల శ్రీరాములును దారికాచి నరికి చంపిన మద్దెలచెరువు సూరి కుటుంబం ఏమైంది? చిన్నాన్నను గొడ్డలితో నరికి చంపినందుకు ఆ పాపం నేడు అనుభవిస్తున్నారు. తీవ్రవాదుల్ని ఎదిరించి పోరాడిన టీడీపీ రప్పా... రప్పా గాళ్ల భరతం పడుతుంది. టీడీపీ ముందు ఎవరిపైనా కర్రఎత్తదు... తమపై కర్ర ఎత్తే వాళ్లకు తగిన శాస్తి చేస్తుంది.

- ఒంటరిగానే టీడీపీ 3 ఎమ్మెల్సీల్ని భారీ మెజారిటీతో గెలిచింది నిజంకాదా?
- 2024 అసెంబ్లీ ఓటమిపై జగన్ ఆత్మవిమర్శ చేసుకోక ఈవీఎంల పైకి నెట్టడం ఆత్మస్తుతి పరనింద కాదా!
- ఒంటరిగానే ఎమ్మెల్సీలు గెలిచిన టీడీపీ... కూటమిగా అసెంబ్లీలో గెలవడం సహజం కాదా!
- జగన్‌కు ఎందుకు ఓట్లు వేస్తారు? విషపూరిత మద్యంతో కోటి కుటుంబాల్ని కొల్లగొట్టినందుకు ఓట్లు వేస్తారా?
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు దారి మళ్లించినందుకు ఓట్లు వేస్తారా?
- నవరత్నాల పేరుతో పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు కొట్టేసి... నవమోసాలు చేసినందుకు ఓట్లు వేస్తారా?
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్.. ఫ్రీ హోల్డ్ పేరుతో లక్షల ఎకరాలు కబ్జాలు చేసినందుకు ఓట్లు వేస్తారా?
- మెగా డీఎస్సీపై మాట తప్పి ఒక్క డీఎస్సీ కూడా జరపనందుకు ఓట్లు వేస్తారా?
- ఉద్యోగుల జీతాలు కోత కోసి.. వారి పొదుపు సొమ్ము కాజేసినందుకు ఓట్లు వేస్తారా?
- లక్షల కోట్ల దోపిడీ కోసం ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం తెచ్చినందుకు ఓట్లు వేస్తారా?

### అవినీతి పుత్రిక సాక్షి ఉద్యోగి వర్ధెల్లి మురళి కుతర్కం - 28

2029 లోనే కాదు.. 2034 లోనూ మాఫియా వైకాపా అధికారానికి రాదు. అసలు వైకాపా ఉంటుందో, లేదో తెలియదు.. ఊడిపోయినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. వారు చేసిన నేరాలు... ఘోరాలు శాపాలై వెంటాడుతున్నాయి.

2024లో వైకాపాకు వచ్చిన 39.4 శాతం ఓట్లల్లో అధికశాతం పింఛనుదారులు, అమ్మఒడి ద్వారా మాత్రమే వచ్చాయి. ఆనాడు ఉన్న 63 లక్షల మంది పింఛన్ దారుల్లో సుమారు 55 లక్షల మంది ఓట్లు వేశారనుకుంటే, అందులో 40 లక్షల వరకు వైకాపాకు ఓట్లు వేశారు. ఇప్పుడు రూ. 4 వేల పింఛనుతో అది తలకిందులైంది. అంటే ఒక్క పింఛనుదారుల్లోనే వైకాపా 40 లక్షలకు పైగా ఓట్లు కోల్పోయింది.

అమ్మఒడి పొందిన 42 లక్షల మందిలో సుమారు 32 లక్షల మంది ఓట్లు వేశారనుకుంటే అందులో 22 లక్షల మంది వరకు వైకాపాకు ఓట్లు వేశారు.

నేడు తల్లికి వందనం ఎందరు పిల్లలున్నా అందరికీ ఇస్తున్నందున వైకాపా ఓట్లు తలకిందులయ్యాయి. తల్లికి వందనం ద్వారా వైకాపా 22 లక్షల ఓట్లు కోల్పోయింది.


పింఛన్, అమ్మఒడి లబ్ధిదారుల్లో మాత్రమే వైకాపా 62 లక్షల ఓట్లు కోల్పోయింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపాకు మొత్తం 1,32,84,134 ఓట్లు అంటే 39.4 శాతం ఓట్లు వచ్చాయి. ఇందులో పింఛన్, అమ్మఒడి లబ్ధిదార్లవే 62 లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయి. అవి ఇప్పుడు రూ.4 వేలు పింఛను, తల్లికి వందనం వల్ల వైకాపా నుండి కూటమి వైపు తిరిగి వచ్చాయి. అంటే వైకాపా పొందిన 1.32 కోట్ల ఓట్లలో 62 లక్షల ఓట్లు కోల్పోయింది. మరి 2029లో వైకాపా ఎలా అధికారానికి వస్తుంది? ఏం చూసి జగన్ కు ఓట్లు వేస్తారు? 2029లో వైకాపా అధికారానికి వస్తుందనే జగన్ మాటలు వట్టి గాలికబుర్లు మాత్రమే. ఈ గాలిమాటలకు మోసపోయేవారు ఎవరూ లేరు.

తొలి అడుగు ద్వారా ఇంటింటికి వెళ్లిన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వైకాపా నేతల ఇంటింటి కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన రాలేదు. అందువల్ల వారు కాడి కిందపడేశారు.

దోపిడి డబ్బులు వెదజల్లి జగన్ యాత్రలకు కూలి జనాన్ని తోలుతున్నారు. మాఫియాలు, సైకోలు వీరంగం, అరాచకం చేస్తున్నారు. కృతిమంగా బిల్డప్ సృష్టించి జగన్ కోసం జనం ఎగబడుతున్నారని మోసకారి ప్రచారం చేస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కూడ ఇలానే జగన్ సభలకు కూలి జనాన్ని తోలి 175/175 సీట్లు మాకే అంటూ ప్రజల్ని భ్రమింపజేసే కుట్ర చేశారు. గులకరాయి డ్రామాలాడారు. ఈ తంతు అంతా గమనించి ప్రజలు 2024 ఎన్నికల్లో వైకాపాకు తోకకోసి సున్నంపెట్టారు. 11 సీట్లకు కుదించారు. 2029లో కూడా ఇంతే.

చంద్రబాబు ఏడాది పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు, అన్న క్యాంటిన్లు, 6,100 పోలీసు ఉద్యోగ నియామకాలు, 16,347 ఉపాధ్యాయ నియామకాలు, రోడ్ల నిర్మాణాలు, రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ, పోలవరం... నదుల అనుసంధానం, అమరావతి నిర్మాణ ప్రగతి, రైల్వే ప్రాజెక్టులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించకపోవడం, గ్రామాల ప్రగతి, ధాన్యం కొనుగోళ్ల నిధుల జమ వగైరాలు ప్రజల కళ్ళముందున్నాయి. కనుక జగన్ ముతా మాయమాటలు ఎవరూ విశ్వసించరు. రానున్న కాలంలో అభివృద్ధి.. సంక్షేమం మరింత ముందుకు పోతుంది. జగన్ మాయ మాటలు నమ్మి రప్పా... రప్పా అని రెచ్చిపోతే వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకుంటారు.

- గురజాల మాల్యాద్రి,
ఛైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్



# ఉచిత బస్సు ఓర్వలేక.. దుష్ప్రచారం

- జగన్‌పై మంత్రి మండిపల్లి మండిపాటు
- 74 శాతం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు
- మహిళల భద్రతకు బస్సుల్లో సీసీ కెమెరాలు, సిబ్బంది పెంపు



అమరావతి (చైతన్యరథం): మహిళలకు కూటమి ప్రభుత్వం మేలుచేస్తుంటే ఓర్వలేని జగన్‌రెడ్డి సొంత మీడియా సాక్షి ద్వారా దుష్ప్రచారం చేయిస్తున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణపథకం అమలుకుసంబంధించి విధివిధానాలు విడుదలైన సందర్భంగా మంత్రి మండిపల్లి సోమవారం మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం ఆర్టీసీని విచ్ఛిన్నం చేసిందని, అన్ని ఒడిదొడుకులను ఓర్చుకొని కూటమి ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సుప్రయాణం అమలు చేస్తుంటే వైసీపీ ఓర్చుకోలేక పోతోందన్నారు. మహిళలకు మేలు చేస్తుంటే జగన్ సొంత మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి తల్లికి, చెల్లికి లబ్ధి చేకూరుస్తామన్నారు.

### బస్సుల్లో సీసీ కెమెరాలు

ఆర్టీసీబస్సుల్లో మహిళల భద్రతకుప్రాధాన్యం ఇస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటుచేస్తున్నాం. ప్రయాణికుల సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సిబ్బందిని పెంచుతున్నాం.ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఈ పథకం పూర్తిస్థాయిలో అమలులో ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు,మెట్రో, సిటీ ఆర్డినరీ. ఎక్స్‌ప్రెస్ బస్సులే 74శాతం నడుస్తున్నాయి. వాటి లోనే ఎక్కువమంది మహిళలు ప్రయాణిస్తున్నారు. అందుకే ఆ బస్సుల్లోనే ఉచిత ప్రయాణాన్ని అమలు చేసి ఎక్కువ మందికి లబ్ధి చేకూరుస్తున్నాం. నాన్‌స్టాప్, సూపర్ లగ్జరీ, ఏసీ తరహా బస్సులు పరిమిత సంఖ్య లోనే ఉన్నాయి. ఆర్టీసీ స్థితిని దృష్టిలో ఉంచుకొని, పథకం దీర్ఘకాలం నిలబడేలా ఆర్థిక సమతుల్యతతో పథకం అమలు చేస్తున్నాం. అన్ని రకాల బస్సుల్లో ఒకేసారి అమలు చేస్తే ఆర్టీసీపై భారీ భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతుంది. కొద్దిపాటి లగ్జరీ కేటగిరీ సర్వీసులను మినహాయించడం వల్ల పథకాన్ని 'మోసం' అని పేర్కొంటూ సాక్షి మీడియా విష ప్రచారం చేస్తోంది. ఈ పథకం ద్వారా ప్రతిరోజూ లక్షలాది మహిళలు ఉద్యోగాలు, విద్య, వైద్య సేవల కోసం ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారని మంత్రి మండిపల్లి తెలిపారు.

### మార్గదర్శకాలు విడుదల

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితబస్సు ప్రయాణంపై ప్రభుత్వంమార్గదర్శకాలు విడుదలచేసింది. 'స్త్రీ శక్తి' పేరిట ఈనెల 15నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. 5కేటగిరీ బస్సుల్లో ఈ సౌకర్యాన్ని అందించబోతున్నట్లు ప్రభుత్వంవెల్లడించింది. పల్లె వెలుగు,అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. బాలికలు,మహిళలు,ట్రాన్స్‌జెండర్లు తగిన గుర్తింపుకార్డు చూపించి ఉచితప్రయాణం చేయొచ్చు.

తిరుమల-తిరుపతి మధ్య తిరిగే సప్తగిరి బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.నాన్ స్టాప్,ఇతర రాష్ట్రాల మధ్య తిరిగే అంతర్రాష్ట్ర బస్సుసర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ,స్టార్ లైనర్,ఏసీ బస్సులకు పథకం వర్తించదు. బస్సుల్లో రద్దీ పెరగనున్న దృష్ట్యా అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. అన్ని బస్సుల్లో సీసీ కెమెరాలు, కండక్టర్లకు బాడీ ఓర్న్ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బస్టాండ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీని ఆదేశిస్తూ.. రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే ఉత్తర్వులు జారీ చేశారు..

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం..

# రూ.100 కోట్ల ఖర్చు

- అవినీతి సొమ్ము కుమ్మరిస్తున్న జగన్
- అధికారులకు ప్రలోభాలు, బెదిరింపులు
- ఎన్నిచేసినా ప్రజలు మా వైపే
- పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి

పులివెందుల (చైతన్యరథం): కడప జిల్లా పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక కోసం వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఇప్పటివరకు దాదాపు వంద కోట్ల రూపాయలు ఖర్చు చేశారని పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆరోపించారు. సోమవారం రాత్రి ఆయన మాట్లాడుతూ పోలింగ్ కొద్ది గంటల్లోకి వచ్చినా ఇంకా డబ్బులు, ముక్కుపుడకలు, చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. అవినీతి సొమ్మును పులివెందుల జెడ్పీటీసీ ఎన్నిక కోసం కుమ్మరిస్తున్నారు. జగన్ మేనమామ, కమలాపురం మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి పోలింగ్ సిబ్బందిని బెదిరించారు. వైసీపీకి అనుకూలంగా చేయకపోతేవచ్చేది మా ప్రభుత్వమే మీఅంతుచూస్తానని పోలీసు అధికారులను బెదిరించారు. తొలుత ప్రలోభపెట్టారు. వినకపోతే పక్షంలో బెదిరింపులకు దిగుతున్నారు. అనేక రకాలుగా దౌర్జన్యాలు చేశారు. ఈ 35 సంవత్సరాల్లో తొలిసారి స్వేచ్ఛాయుత వాతావరణంలో 11 నామినేషన్లు వేయించి నేడు ప్రజాస్వామ్యయుతంగా పోటీకి దిగుతుంటే.. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగితే వైసీపీకి ఓట్లు రావని టీడీపీ మీద ఇష్టమొచ్చినట్లు వారి సొంత మీడియాలో దుష్ప్రచారం చేశారు. పులివెందుల ప్రజలు అన్నీ గ్రహించారు. జరగబోయే పోలింగ్‌లో ప్రజలు తమ వైపే ఉన్నారని రవి ఉద్ఘాటించారు.



# పులివెందులలో ఓటమి భయంతో మతిలేని విమర్శలు

- జగన్‌పై హోంమంత్రి అనిత మండిపాటు
- అక్కడ తొలిసారి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు
- విలువల గురించి జగన్ మాట్లాడటం సిగ్గుచేటు
- నిబంధనలపై అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు




అమరావతి (చైతన్యరథం): జెడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో వైఎస్ జగన్ ఇలాకా పులివెందులలోని ప్రజలకు తొలిసారిగా ప్రజాస్వామ్యం అంటే ఏమిటో అనుభవంలోకి వచ్చిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సోమవారం అమరావతి లో మంత్రి వంగలపూడి అనిత విలేకర్లతో మాట్లాడ తూ.. పులివెందుల తమ అడ్డా అని జబ్బలు చరుచుకున్నవాళ్ళు ఇప్పుడు ప్రజాస్వామ్యానికి భయపడుతున్నారంటూ వైసీపీ అధినేత జగన్ రెడ్డిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పులివెందులలో ఓటమి భయం పట్టుకున్నందుకే జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్‌కు విలువలంటే తెలియదని.. అలాంటి ఆయన విలువల గురించి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. పులి వెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలు ప్రజా స్వామ్య పద్ధతిలో జరుగుతుండటం చూసి స్థానికులు ఆశ్చర్యపోతున్నారన్నారు. బలవంతపు ఏకగ్రీవాలు చేసు కునే స్థాయి నుంచి 11 మంది అభ్యర్థులు స్థానిక జెడ్పీటీసీ ఎన్నిక బరిలో ఉండటం ప్రజాస్వామ్యానికి నిదర్శనమన్నారు.

పోలింగ్ బూత్ మార్చే అధికారం ముఖ్యమంత్రికి ఉంటుందా అని అనిత ప్రశ్నించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జరిగిన ప్రక్రియపై వైసీపీ నింద లు వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరిధి, ఎన్నికల సంఘం అధికారాలపై ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్‌కు కనీస అవగాహన లేక పోవడం దురదృష్టకరమని ఆమెవ్యాఖ్యానించారు. నెలలో 20రోజులు బెంగుళూరులోఉంటూ గంజాయ్, బ్లేడ్ బ్యాచ్‌లను కలిసేందుకు వచ్చే జగన్‌కు వాస్తవ పరిస్థితులు ఏం తెలుస్తాయని ఆమె ఎద్దేవా చేశారు.

జగన్ హయాంలో జరిగినట్లు ఎక్కడైనా నామి నేషన్లు ఎవరైనా లాక్కున్నారా? వైసీపీ హయాంలో జరిగిన తిరుపతి ఉప ఎన్నికలో దొంగ ఓట్లు చేర్చి నట్లు పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికలో ఎక్కడైనా చేర్చారా అంటూ మంత్రి వంగలపూడి అనిత వ్యంగ్యంగా ప్రశ్నించారు. తల్లి, చెల్లికి ఆస్తి పంచ కుండా కోర్టులో కేసు వేసిన వాడిని ఎలా నమ్మాలనే ఆలోచనలో పులివెందుల ప్రజలు ఉన్నారంటూ జగన్ కు ఈ సందర్భంగా ఆమె చరకలంటించారు. పులి వెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లోని ప్రజలు.. ఈ ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు వేసేందుకు భద్రతా చర్యలు చేపట్టామని వివరించారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో రాష్ట్ర ప్రభుత్వం తరపున వైఎస్ సునీతకు కావాల్సిన సాయం అందిస్తున్నామని స్పష్టం చేశారు. ఆమె తండ్రిని కిరాతకంగా సొంత మనుషులే చంపారన్న వైఎస్ సునీత బాధను అంతా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# రాష్ట్రానికి అండగా ఉండండి

## - ప్రధానికి ఎంపీల వినతి



న్యూఢిల్లీ (చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధికి మరింతగా సహకరించాలని ప్రధాని నరేంద్ర మోదీని టీడీపీ ఎంపీలు కోరారు. లోక్‌సభ, రాజ్యసభలు సోమవారం ఉదయం వాయిదా పడిన అనంతరం కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ఎంపీలు.. పీఎం ఛాంబర్‌కు వెళ్లి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగా మోదీ హాజరైన విశాఖ యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైందని గుర్తుచేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కొనసాగిస్తూ, మరింతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు ఎంపీలు అభినందనలు తెలిపారు. ట్రంప్ సుంకాల వల్ల రాష్ట్రంపై పడుతున్న తీవ్ర ప్రభావాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంలో అగ్రరాజ్యంతో కేంద్రం చేస్తున్న పోరుకు అండగా ఉంటామన్నారు.

రాష్ట్రం నుంచి ఎక్కువగా ఎగుమతి అయ్యే ఆక్వా, మత్స్య ఉత్పత్తులు, మిర్చి, ఇతర ఆహార ఎగుమతులపై అమెరికా సంకాలు తీవ్ర ప్రభావం చూపుతాయని వివరించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంతో పాటు తాము ప్రత్యామ్నాయ మార్గాలపైనా దృష్టిసారించామని చెప్పారు. పలు మంత్రిత్వశాఖల సంయుక్త కార్యదర్శులతో చేపట్టిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఎంపీలంతా ఒక్కో నియోజక వర్గంలో ఎలా విజయవంతం చేశారో తెలియజేసే పుస్తకాలను ప్రధానికి టీడీపీపీ నేత లావు కృష్ణదేవరాయులు అందించా రు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు.. విజయనగరం ఎంపీ అప్పల నాయుడిని ప్రధాని మోదీకి పరిచయం చేశారు. అప్పలనాయుడు కొత్తకొత్త విషయాలను అన్వేషిస్తారని, మంచి ఆసక్తి గల వ్యక్తి అని మోదీ కితాబిచ్చారు.

# సమస్యలు సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళతా

## - సినీ నిర్మాతలకు మంత్రి దుర్గేష్ హామీ

అమరావతి (చైతన్యరథం): సినీ నిర్మాతలు తెలియజేసిన సమస్యలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళతానని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. తెలుగు సినీపరిశ్రమలో నెలకొన్న సమస్యలపై పలువురు అగ్ర నిర్మాతలు సోమవారం మంత్రి కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ఇప్పించాలని మంత్రిని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందించారు. నిర్మాతలతో సమావేశం అనంతరం మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం టాలీవుడ్లో నెలకొన్న పరిణామాల గురించి తెలియజేయడానికి నిర్మాతలు వస్తామన్నారు. ఆ మేరకు కలిశారు. ప్రత్యేక ఎజెండా ఏమీ లేదు. ఆందోళన నేపథ్యంలో సినీ కార్మికులు, నిర్మాతలు ఇరువురూ చెప్పే విషయాలు వింటాం. ఈ అంశంపై ఫెడరేషన్, ఫిల్మ్ ఛాంబర్ సామరస్యంగా మాట్లాడుకోవాలి. అవసరమైతే సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి సంబంధిత అంశాన్ని తీసుకెళ్లి చర్చిస్తాం. ప్రభుత్వ జోక్యం అవసరమైతే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి స్థాయిలో నిర్ణయం తీసుకుంటారు. ఏపీలో చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తాం. ఏపీలో ఎవరైనా స్టూడియోలు, రీ రికార్డింగ్ థియేటర్లు, డబ్బింగ్ థియేటర్లు నిర్మించాలని ముందుకు వస్తే ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని పేర్కొన్నారు.

### నిర్మాతల విజ్ఞప్తి..

మంత్రి దుర్గేష్‌తో సమావేశం అనంతరం నిర్మాతలు మీడియాతో మాట్లాడారు. ఏపీలో సినీ పరిశ్రమ అభివృద్ధికి సూచనలు ఇచ్చాం. సినీ రంగానికి సంబంధించి ఏపీలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరాం. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లను ఆదుకునేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. సినీ రంగాన్ని ప్రత్యేక పరిశ్రమగా గుర్తించాలని కోరాం. థియేటర్ల యజమానులు నష్టపోతున్న దృష్ట్యా ఆదుకోవాలని విన్నవించాం. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని కోరాం. సమస్యల పరిష్కారానికి ఏపీ సీఎం అపాయింట్‌మెంట్ కోరాం. ఇప్పిస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. త్వరలోనే ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంను కలుస్తాం అని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో బీవీఎస్ఎన్ ప్రసాద్, రవిశంకర్ యలమంచిలి, టీజీ విశ్వప్రసాద్, నాగవంశీ, డీవీవీ దానయ్య, బన్నీ వాసు, తదితరులున్నారు.



# డీఎస్సీ ఫలితాలు విడుదల

అమరావతి (చైతన్యరథం): ఏపీ మెగా డీఎస్సీ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ ఎం.వి.కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు. అభ్యర్థులు తమ వ్యక్తిగత లాగిన్‌లోకి వెళ్లి స్కోరు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

### స్కోర్ కార్డు డౌన్‌లోడ్ ఇలా..

అభ్యర్థులు తొలుత క్యాండిడేట్ లాగిన్ లోకి వెళ్లాలి. అక్కడ తమ హాల్ టికెట్ నంబర్, పాస్‌వర్డ్ ఎంటర్ చేస్తే.. 'సర్వీసెస్' అని వస్తుంది. అక్కడ ఏపీ డీఎస్సీ ఫలితాలను సెలక్ట్ చేసుకుంటే స్కోరు కార్డు అందుబాటులోకి వస్తుంది. అందులో అభ్యర్థులు రాసిన మొత్తం పేపర్లు, సాధించిన మార్కులు, టెట్ మార్కులను పేర్కొంటూ క్వాలిఫైడ్/నాన్ క్వాలిఫైడ్ అనే వివరాలు ఉంటాయి.

అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా రూపొందించిన డీఎస్సీ తుది ఫలితాలను విడుదల చేసినట్లు మెగా డీఎస్సీ కన్వీనర్ కృష్ణారెడ్డి తెలిపారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలు, స్కోర్ కార్డులను పొందొచ్చు.

టెట్ వివరాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే అధికారిక వెబ్‌సైట్‌లో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా తమకు తామే టెట్ వివరాలు సరిచేసుకోవడానికి అవకాశం ఇచ్చాం. ఈ అవకాశం రెండు రోజులు (ఆగస్టు 13వరకు) మాత్రమే అందుబాటులో ఉంటుందని కృష్ణారెడ్డి తెలిపారు.

కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నియామకానికి మెగా డీఎస్సీ నిర్వహించింది. మొత్తంగా 3,36,307 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాది జూన్ 6 నుంచి జులై 2 వరకు 23 రోజుల పాటు పరీక్షలు నిర్వహించారు. ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశాల్లోనూ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి రెండు సెషన్లలో ఈ పరీక్షలను విజయవంతంగా ముగించారు. మెగా డీఎస్సీ పరీక్షలకు 92.90 శాతం మంది హాజరయ్యారు.

చైతన్యరథం

# నేడు జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్

## పులివెందుల, ఒంటిమిట్టలో పకడ్బందీ ఏర్పాట్లు

కడప (చైతన్యరథం): వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జెడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్‌కు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మంగళవారం ఎన్నికలు నిర్వహించనున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయాల్లో ఎన్నికల సిబ్బందికి సామగ్రిని అధికారులు అందజేశారు. ఈ రెండు జెడ్పీటీసీ స్థానాల్లో 11 మంది చొప్పున అభ్యర్థులు పోటీపడుతున్నారు.

పులివెందుల జెడ్పీటీసీ స్థానం పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో 10,600 మంది, ఒంటిమిట్ట పరిధిలోని 30 పోలింగ్ కేంద్రాల్లో 24వేల మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. రెండు మండలాల్లో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట సరిహద్దు, జిల్లా సరిహద్దులో ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. పులివెందులలో బందోబస్తును కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పర్యవేక్షిస్తున్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు స్థానికేతరులు ఉండకూడదని పోలీసులు హెచ్చరించారు. పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని గ్రామాలు సమస్యాత్మకం కావడంతో.. దాదాపు 700 మందితో భారీ భద్రతను పోలీస్ శాఖ ఏర్పాటు చేసింది. పులివెందుల జడ్పీటీసీ పరిధిలోని ఆరు గ్రామ పంచాయతీల పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది




### వైసీపీ పిటిషన్ తిరస్కరణ

పులివెందులలో పోలింగ్ కేంద్రాల మార్పుపై వైసీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టు తోసిపుచ్చింది. జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ బూత్‌ల మార్పుపై జోక్యం చేసుకోవాలంటూ వైసీపీ నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సోమవారం విచారణకు స్వీకరించిన హైకోర్టు... ఈ దశలో జోక్యానికి నిరాకరించింది. ఆరు పోలింగ్ బూత్‌లు మార్చాలంటూ లేళ్ల అప్పిరెడ్డి తన పిటిషన్‌లో కోరారు. అయితే మరికొన్ని గంటల్లో పోలింగ్ జరుగుతుందని హైకోర్టుకు ఎన్నికల సంఘం తరపున న్యాయవాదులు స్పష్టం చేశారు. అంతేకాదు.. ఎన్నికల ప్రక్రియ సైతం ప్రారంభమైందని కోర్టుకు వారు వివరించారు. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పిటిషన్‌ను తోసిపుచ్చింది.

# మద్యం స్కాంలో అనుబంధ ఛార్జ్‌షీట్




విజయవాడ (చైతన్యరథం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సోమవారం అదనపు ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 200 పేజీలతో కూడిన ఛార్జ్ షీట్‌ను జయవాడలోని ఏసీబీ కోర్టుకు సిట్ అధికారులు సమర్పించారు. నిందితులు ధనుంజయరెడ్డి (ఏ 31), కృష్ణమోహన్‌రెడ్డి (ఏ 32), గోవిందప్ప బాలాజీ (ఏ 33) ప్రమేయం, నగదు తరలింపు అంశాలను దీనిలో సిట్ పేర్కొన్నట్లు సమాచారం. ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో వీరికి గల సంబంధాలు, నగదును అంతిమ లబ్ధిదారుకు చేర్చిన విధానాన్ని ఛార్జ్ షీట్‌లో సిట్ ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

మద్యం కుంభకోణం కేసులో గత నెల 19న సిట్ అధికారులు ప్రాథమిక ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అందులో 9 సంస్థలు, ఏడుగురు వ్యక్తులపై అభియోగాలు మోపారు. ఇప్పుడు దానికి అనుబంధంగా మరో ఛార్జ్ షీట్‌ను సిట్ దాఖలు చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు 19 సంస్థలు, 29 మంది వ్యక్తులు నిందితులుగా ఉన్నారు. రాజ్ కసిరెడ్డి (ఏ1), బూనేటి చాణక్య (ఏ-8), పైలా దిలీప్ (ఏ-30), సజ్జల శ్రీధర్‌రెడ్డి (ఏ-6), కె.ధనుంజయరెడ్డి (ఏ-31), పి. కృష్ణమోహన్‌రెడ్డి (ఏ-32), గోవిందప్ప బాలాజీ (ఏ-33), సీహెచ్. వెంకటేశ్నాయుడు (ఏ-34), చెవిరెడ్డి భాస్కరరెడ్డి (ఏ-38), పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి (ఏ-4), బాలాజీ కుమార్ యాదవ్ (ఏ-35), ఈ. నవీన్ కృష్ణ (ఏ-36) సహా మొత్తం 12 మంది అరెస్టయ్యారు. కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. అది పూర్తయ్యాక ఇంకో అనుబంధ ఛార్జ్ షీటును సిట్ అధికారులు దాఖలు చేయనున్నారు.

# యువతే రాష్ట్రానికి, దేశానికి భవిత!

## ఆగస్టు 12 అంతర్జాతీయ యువ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక వ్యాసం.

ప్రతి సంవత్సరం ఆగస్టు 12న ప్రపంచం అంతటా అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని జరుపుకొంటాము. దీనిని 1999 లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువత సమస్యలు, అవకాశాలు, అభివృద్ధి లక్ష్యాలను గుర్తించి, యువత శక్తిని ప్రపంచ అభివృద్ధి కోసం మలచడమే యువదినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం. యువతకు విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక న్యాయం వంటి రంగాలలో అవగాహన కల్పించడం.. ప్రభుత్వాలు, పౌర సమాజం, యువజన సంస్థలు కలిసి యువత కోసం కార్యాచరణ చేపట్టేలా ప్రోత్సహించడం లక్ష్యంగా దీనిని నిర్వహిస్తున్నారు. ఇది యువత లోపల నిగూఢంగా ఉన్న సామర్థ్యాన్ని గుర్తించేందుకు, ప్రోత్సహించేందుకు, వారి సమస్యలను ప్రపంచానికి చాటేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దినం. ప్రపంచంలో ఉన్న యువత ఏ విధంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు నాయకత్వం వహిస్తున్నారో తెలియజేయడం దీని ఉద్దేశం. యువత సమాజానికి శక్తి, సృజనాత్మకత, మార్పునకు చిహ్నం. వారి ఆలోచనలు, కృషి దేశ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఆత్మ విశ్వాసం, శ్రమ, నీతి, విజ్ఞానం కలిగిన యువతే అభివృద్ధికి బాటలు వేసే శక్తివంతమైన శక్తి. యువత తన బలహీనతలను అధిగమిస్తూ, తన బలాలను వినియోగించుకుంటూ, మరింత సుస్థిరం చేసుకుంటూ సమాజం పై తమ దైన ముద్రను బలంగా వేస్తూ, ఆదర్శవంతంగా రూపుదిద్దుకోవాలి.

యువత తమను తాము స్పష్టంగా తెలుసు కోగలిగితే విజేతలు అవుతారు. విజేతలందరూ భిన్నంగా ఆలోచించి, విభిన్నంగా తమ కార్యక్రమాలను విజయ లక్ష్యంతో నడిపించి యువతకు దారి చూపించారు. ఏమి కావాలో, దానికి ఏం చేయాలో ప్రణాళికబద్ధంగా పనిచేస్తూ తమలోని ప్రత్యేకతలను గుర్తెరిగి వాటిని పదునెక్కించారు. నలుగురితో కలిసి పనిచేస్తూ నలుగురినీ కలుపుకుంటూ, అందరితో ప్రేమపూర్వకంగా మెలిగారు. ఆహం తగ్గించుకున్నారు. తాము చేసే పనిని ప్రేమించారు. ఆనందంగా, కర్తవ్యదీక్షగా తమ పని తాము చేశారు. సంక్లిష్టతను, సంక్షోభాన్ని సవాలుగా స్వీకరించారు. సవాళ్ళలోనించి, ప్రతిభను ప్రజ్వలనం చేశారు. కొత్త ఆలోచనలు చేశారు. వాటిని ఆచరించారు. అభివృద్ధికి కారకులయ్యారు. కష్టనష్టాలను ఎదుర్కొన్నారు. వాటిని అధిగమించారు. తమ చుట్టూ ఉన్న వారిలోని ప్రజ్ఞను గుర్తించారు. ఎప్పటికప్పుడు తమను తాము సమీక్షించుకున్నారు. సంస్కరించుకున్నారు. విలువల విలువను తెలుసుకున్నారు. నియమబద్ధంగా, నిర్మాణాత్మకంగా ఆలోచించారు. వైఫల్యాలను దాటారు. అలసత్వాన్ని దరి చేరనీయలేదు. తప్పులను సరి చేసుకుంటూ కర్తవ్య నిర్వహణ చేసారు. వారి అడుగుజాడల్లో మారుతున్న అవసరాలకు అనుగుణంగా యువత ఆలోచించాలి. వేగంగా పని చేయాలి. లక్ష్యాలను సాధించాలి. గమ్యాన్ని చేరుకోవాలి. మానవ జన్మను మహనీయం చేసుకోవాలి. ప్రతి అడ్డంకీ ఒక ఎక్కవలసిన మెట్టు అని నేటి యువత గుర్తించాలి. సమాజం అభివృద్ధి పథంలో పయనించాలంటే యువత పాత్ర ప్రధానమైంది. క్రమశిక్షణకి అగ్ర తాంబూలం ఇవ్వాలి. ప్రవర్తనా సరళికి కొత్త మెరుగు దిద్దుకోవాలి. నీతిని, నిజాయితీని దుస్తులుగా ధరించాలి. దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కోసం యువత నడుం బిగించటం అత్యవసరం.

యువనేత లోకేష్ పాదయాత్రకు గత ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా ఆయన ముందుకు సాగిన తీరు టీడీపీ కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపింది. లోకేష్ తన పోరాట పటిమ ద్వారా తన నాయకత్వ లక్షణాలపై ఉన్న అపోహలను తొలగించుకొన్నారు. ఆయనను ప్రత్యర్థులు ఎంత గా అవహేళన చేశారో ప్రజలు చూసారు. ఆ అవమానాలనే ఆయన సవాళ్లుగా స్వీకరించారు. సుదీర్ఘ పాదయాత్ర ద్వారా ఒక మెచ్యూర్డ్ నాయకుడిగా ప్రజల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ప్రజా నాయకుడుగా తనను తాను ప్రజల ముందు ఆయన ఆవిష్కరించుకున్నారు. నేటి యువతే రేపటి నాయకులు. ఆంధ్రప్రదేశ్ లో నారా లోకేష్ అద్భుత తెలివైన యువ నాయకుడు. యువత అవసరాలను హృదయపూర్వకంగా అర్థం చేసుకొని యువత భవితకు బంగారు బాటలు వేస్తున్న నాయకుడు ఆయన. నేడు యువతకు ప్రేరణ కలిగిస్తున్నారు. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుంచి యువతకు ఉద్యోగాలు, డిజిటల్ విజన్, స్టార్టప్‌లకు ప్రోత్సాహం, స్కిల్లింగ్ వంటి విషయాల్లో విశేష శ్రద్ధ చూపిస్తున్నారు. విదేశీ విద్యతో ఉన్నతంగా ఆలోచించే ఆయన, రాష్ట్రంలో వున్న యువతకు సాంకేతిక విజ్ఞానం, ఉద్యోగావకాశాలు, ఆధునిక వ్యవస్థల పై అవగాహన కలిగించేలా పలు మార్గాలు అన్వేషిస్తున్నారు. లోకేష్ తన విద్యాభ్యాసాన్ని అమెరికాలోని స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో పూర్తిచేసారు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయనకు ఆర్థిక, వ్యూహాత్మక, టెక్నాలజీ రంగాల్లో విశేష అవగాహన వుంది. టెక్నాలజీని, అభివృద్ధినీ కలపగలిపే నూతన తరహా నాయకత్వం ఆయనలో ఉన్నది. ప్రపంచస్థాయి విద్యావ్యవస్థ అనుభవం ఆయన నిర్ణయాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. యువతతో ఆత్మీయంగా మమేకమయ్యే నాయకుడిగా తనను తాను స్థిర పర్చుకున్నారు. ప్రత్యేకంగా యువతకు ప్రోత్సాహం ఇచ్చే కార్యక్రమాలు తీసుకురావడంలో ఆయన ముందున్నారు. టెక్నాలజీతో అభివృద్ధి, యువతతో పాలన అన్న భావనను ఆచరణలోకి తీసుకువస్తున్న యువ నాయకుడు లోకేష్. యువతకు మార్గదర్శి. ఆయనలో పాలనలో నూతన దృక్కోణం, నూతన ఆలోచనలత, పరిపక్వత ఉన్నాయి. 2019 ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయి పార్టీ పై నిర్బంధం కొనసాగినప్పటికీ లోకేష్ వెనుకడుగు వేయలేదు. ఆయనలో ఉన్న దృఢ సంకల్పం, ఓర్పు, వ్యూహాత్మక ఆలోచన, ప్రజా సమస్యలపై స్పందించే తీరు విలక్షణమైనవి. ప్రత్యర్థులు కఠిన విమర్శలు, వ్యక్తిగత దూషణలకు దిగినా వాటికి డేటా ఆధారాలతోనే సమాధానం ఇచ్చారు. 3,000 కిలోమీటర్లకు పైగా చేసిన పాదయాత్రలో ప్రతి అడుగుకు ఒక సమస్యను వినిపించారు. ప్రతి గ్రామంలో ఒక సమస్య పరిష్కారానికి ప్రయత్నించారు. తప్పుడు కేసులైనా, విమర్శలైనా లోకేష్ అడుగులు ఆగలేదు. ప్రతి నిర్ణయంలో గణాంకాలు, ఆధారాలు, వాస్తవాలకే ప్రాధాన్యం ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం అధికారుల స్థాయి వరకు వెళ్లి తక్షణ చర్యలు తీసుకోవడం ఆయన ప్రత్యేకత. నిజం కోసం నిలబడే దృఢ సంకల్పం, ప్రజల కోసం ఎన్ని త్యాగాలైనా చేయాలనే అంకిత భావానికి ప్రతి రూపం లోకేష్. ఐటీ, ఇన్నోవేషన్, స్టార్టప్ పాలసీల రూపకల్పనలో ఆయన పాత్ర ప్రశంసనీయమైనది. రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పెట్టుబడులు ఆకర్షించేందుకు శ్రమిస్తున్నారు నారా లోకేష్.

తమ భవిష్యత్ ను తీర్చి దిద్దు కోవాల్సిన బాధ్యత యువతదే. నేడు నిజం తెలుసు కొని యువత పట్ల బాధ్యతగా వ్యవహరించే వారికి మద్దతుగా నిలవాలి.యువత తలుచుకొంటే సాధ్యం కానిది లేదు. యువతీ,యువకులు రాష్ట్రంలో నిర్ణాయక శక్తులుగా ఎదిగి తమ భవిష్యత్‌కి మేలు బాటలు వేసుకోవాలి. యువ నాయకుడు లోకేష్ రాజకీయాల్లో అడుగుపెట్టినప్పటి నుంచి ఆయన దృష్టి అంతా యువత అభివృద్ధి మీదే నిలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ ద్వారా లక్షలాది మంది యువతకు ఆధునిక నైపుణ్యాలు నేర్పించారు. ఉద్యోగాలు మాత్రమే కాదు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తూ స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ హబ్‌లను ప్రోత్సహిస్తున్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, పర్యాటకం, రోబోటిక్స్ వంటి రంగాల్లో శిక్షణా కేంద్రాలు ఏర్పరచి, ప్రపంచ స్థాయి పోటీకి యువతను సిద్ధం చేస్తున్నారు. యువతకు కేవలం డిగ్రీ కాదు డిజిటల్ పరిజ్ఞానం కూడా ఉండాలని లోకేష్ లక్ష్యం. అందుకే ఆయన AP Cloud Hub, IoT Centers, AI Training Labs వంటి ప్రాజెక్టులు తీసుకువచ్చారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాల యువత కూడా గ్లోబల్ జాబ్స్ పొందే స్థాయికి చేరుకుంటున్నారు. కేవలం శిక్షణ ఇవ్వడంతో ఆగిపోలేదు. యువత సమస్యలు వినడానికి కూడా ఎప్పుడు అందుబాటులో ఉండే నేతగా నిలిచారు. నిరుద్యోగ భృతి, ఉపాధి అవకాశాల పెంపు, పారదర్శక రిక్రూట్‌మెంట్ విధానాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. యువత సమాజానికి జీవకళ. రాష్ట్రానికి, దేశానికి భవిష్యత్తు. దానిని మరింత బలంగా, వెలుగులీనేలా తీర్చిదిద్దే శక్తి, దిశా నిర్దేశం ఇవ్వగల నాయకుడే నారా లోకేష్. ఆయన చూపే మార్గం కేవలం ఒక తరం కోసం కాదు, రాబోయే తరాల భవిష్యత్తు కోసం పటిష్టమైన బాటలు వేస్తున్నారు. విద్యతోపాటు యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నారు. ఐటీ రంగం అభివృద్ధి కోసం తండ్రికి మించిన తనయుడిగా కృషి చేస్తున్నారు. ప్రగతిశీల ఆలోచనలతో రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలను ప్రోత్సహిస్తూ నవ్యాంధ్రను పరుగు తీయిస్తున్నారు లోకేష్. రాష్ట్రాన్ని ఐటీ హబ్‌గా మార్చేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. 12న ప్రపంచ అంతర్జాతీయ యువ దినోత్సవం సందర్భంగా యువతకు శుభాకాంక్షలు.

- నీరుకొండ ప్రసాద్

# గోదావరి డెల్టా ఆధునికీకరణకు చర్యలు

## సమస్యను సీఎం దృష్టికి తీసుకెళతా - ఐదేళ్ల జగన్ పాలనే దుస్థితికి కారణం - మంత్రి నిమ్మల రామానాయుడు



తణుకు (చైతన్యరథం): గోదావరి డెల్టా ఆధునికీకరణకు కృషి చేస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పది లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించా ల్సిన గోదావరి డెల్టా పరిస్థితి ప్రమాదకరంగా ఉండటానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని విమర్శించారు. పశ్చిమగోదా వరి జిల్లా తణుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కొండేటి శివ, పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కు గోదావరి డెల్టా పరిస్థితిని వివరించి ఆధునికీకరణ పనులు తక్షణం చేపట్టే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులు అంటే అన్నదాతలకు సేవ చేసే మహద్భాగ్యమని అభివర్ణించారు. 2014-19 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అన్నదాతలను ఏ విధంగా ఆదుకున్నది, ఎలాంటి మేలు చేసింది అనే అంశాలను సభలో ప్రస్తావించారు. వ్యవసాయ రుణమాఫీ, ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్, యాంత్రీకరణ తదితర రైతు ప్రయోజనకర అంశాలను గణాంకాలతో సహా వివరించారు. ఇదే సమయంలో 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఏ విధంగా నిర్వీర్యం చేసి ఎలా భ్రష్టు పట్టించారో సోదాహరణంగా చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా మొదటి నెల నుంచే ఇచ్చిన హామీ లు నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపా రు. జగన్ ప్రతిపక్ష హోదా కూడా కోల్పోయి రాష్ట్రంలో చేస్తున్న అరాచకాలను, ఆకృత్యాలను, విధ్వంసాన్ని, మారణకాండను ఎం డగట్టారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటానికి అనర్హుడు అన్నారు. ఒక నేరస్తుడు రాజకీయ ముసుగులో ఉంటే ఎంత అన ర్థం జరుగుతుందో జగన్ పాలన వల్లే జనాలకు తెలిసిందన్నారు.

**భూతాన్ని బయటికి రానివ్వొద్దు.**

జగన్ నియంతృత్వ, నిరంకుశ, రివర్స్ పాలనకు విసిగి వేసారి పోయిన 2024 ఎన్నికల్లో ఈ రాజకీయ భూతాన్ని సీసాలో బం ధించి ప్రజలు ఎంతో విజ్ఞత ప్రదర్శించారని కొనియాడారు. ఆ భూతం మళ్లీ అబద్ధపు మాటలు, అబూత కల్పనలతో బయటకు వచ్చి అరాచకం సృష్టించాలని చూస్తోందన్నారు. అందువల్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండి ఆ భూతానికి శాశ్వత సమాధి కట్టాల న్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యన్నారాయణ, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, మాజీ మంత్రి పీతల సుజాత, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# సహకార వ్యవస్థను గాడిన పెడతాం

- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది
- అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- జగన్‌రెడ్డి సహకార రంగాన్ని భ్రష్టుపట్టించాడు
- సొసైటీల్లో రాజకీయాలతో ఇబ్బందులు పడ్డారు
- రైతు సంక్షేమంలో కృష్ణా జిల్లాను ముందు నిలుపుతాం
- చల్లపల్లి బ్రాంచ్ ప్రారంభంలో మంత్రి కొల్లు రవీంద్ర



విజయవాడ(చైతన్యరథం): వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజుగా చూసే ప్రభుత్వం రాష్ట్రంలో ఉండడం మన అదృష్టమని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ చల్లపల్లి బ్రాంచ్ నూతన భవన ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొన్నారు. అధునాతనమైన సదుపాయాలతో నూతన భవన ప్రారంభోత్సవం సంతోషంగా ఉందన్నారు. సహకార సంఘాల బ్యాంకు వ్యవస్థలో కృష్ణా జిల్లా ప్రాధాన్యం అత్యంత కీలకం..1917లో కృష్ణా జిల్లా సహకార సంఘాల కేంద్ర బ్యాంకును ఏర్పాటు చేసుకున్నాం.. దేశంలోనే మన జిల్లా అగ్రస్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. ఈ ఖ్యాతిని మరింత ముందు కు నడిపించేలా మోపిదేవిలో కొత్త బ్రాంచి ఏర్పాటు చేసుకున్నాం. రుణాల మంజూరులో రికార్డులు సృష్టిస్తున్నాం. రైతులకు సహకార బ్యాంకుల నుండి అవసరమైన మేరకు సాయం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. గత ఐదేళ్లూ జగన్‌రెడ్డి సహకార బ్యాంకు వ్యవస్థను నాశనం చేశారు. రైతుల్లేకుండా సొసైటీలను ఏర్పాటు చేశారు..అర్హులైన రైతులతో కూడిన పాలక మండలిని ఏర్పాటు చేయాలి.. రాష్ట్రంలో గాడి తప్పిన పాలన మొత్తాన్ని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో గాడిన పెడుతున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎరువుల కొరత నెలకొందన్నారు. జగన్‌రెడ్డి ఉద్దేశపూర్వకంగా రైతులను కుట్రలో భాగస్వాములను చేస్తున్నాడు. రైతు ఆరుగాలం శ్రమించిన పంటను తన రాజకీయం కోసం ట్రాక్టర్లతో తొక్కిస్తున్నాడని మండిపడ్డారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకునేలా సహకార వ్యవస్థను పునరుద్ధరి స్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం, టీడీపీ సీనియర్ నాయకుడు కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య) తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత ఒత్తిడితో తొలగించారు

## ఆ పార్టీ వ్యక్తిని నియమించుకున్నారు

- మధ్యాహ్న భోజన కార్మికురాలి ఆవేదన
- ప్రజావినతుల్లో నాయకులకు ఫిర్యాదు

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ప్రజావినతుల్లో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ స్వామినాయుడు అర్జీలు స్వీకరించారు. చిత్తూరు జిల్లా యాదమరి మండలం చిన్నిరెడ్డిపల్లె దళితవాడకు చెందిన కె.రజిని సమస్యను వివరిస్తూ గ్రామంలో 23 ఏళ్లుగా ప్రాథమిక పాఠశాలలో మధ్యా హ్న భోజన వంట మనిషిగా పనిచేస్తున్నట్లు తెలిపింది. 10 రోజుల క్రితం వైసీపీ నాయకుడు కబీర్ బాయ్ ఒత్తిడితో హెడ్ మాస్టర్ భాస్కర్‌రావు తనను తొలగించి వైసీపీకి చెందిన మాలినిబీని వంట మనిషిగా నియమించినట్లు వాపోయింది. ఈ విషయంపై విచారణ జరిపించి న్యాయం చేయాలని అభ్యర్థించింది.

**భూమికి పట్టా ఇప్పించండి**

తనకు ఆర్మీ కోటా కింద కడప జిల్లా బద్వేల్ మండలం తిరువెంగళాపురం గ్రామ పొలం సర్వే నెంబర్ 695లో 5 ఎకరాల భూమిని గతంలో కడప జిల్లా కలెక్టర్, బద్వేల్ మండల తహసీ ల్దార్ కేటాయించారని ప్రకాశం జిల్లా కొమరోలు గ్రామస్తుడు మాలేపాటి వెంకటేశు తెలిపారు. కొద్ది రోజుల్లో మీ పేరుతో భూమి కి పట్టా ఇస్తామని చెప్పారని తెలిపారు. ప్రస్తుత గ్రామ రెవెన్యూ అధికారి, సర్వేయర్ ఆ భూమిని తనకు చెందకుండా అడ్డుకుం టున్నారని, వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు**

తమకు సర్వే నెంబర్ 209.1లో 0.70 సెంట్లు, 209.3లో 1.87 సెంట్లు వ్యవసాయ భూమి ఉందని కృష్ణా జిల్లా బాపుల పాడు మండలం కొత్తమల్లవెల్లి గ్రామానికి చెందిన కాటూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ భూమి తమ తండ్రి పేరు మీద ఉండగా ఆయన మరణించిన తర్వాత మేనమామ నీలాపు సాంబ శివరావు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. తమ భూమి తమకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చా రు. నెల్లూరు జిల్లా ఉదయగిరికి చెందిన సయ్యద్ హైదర్ అలీ సమస్యను వివరిస్తూ 1974లో ప్రభుత్వం ఉదయగిరి గ్రామంలోని సర్వే నెం. 1224-1, 12244ర్లులో 4.73 సెంట్ల భూమిని ఇచ్చిందని తెలిపారు. భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించమని కోరితే ఎక్కించడం లేదని, సమస్యను పరిష్కరించాలని కోరారు.

# యాంటీ ర్యాగింగ్‌పై అవగాహనా కార్యక్రమాలు

- నేటి నుంచి వారంపాటు నిర్వహించాలి
- వైద్య కళాశాలల్లో ఆ మాటే వినపడకూడదు
- హద్దు మీరితే కఠిన చర్యలకు వెనుకాడం
- మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలు



అమరావతి(చైతన్యరథం): వైద్య కళాశాలల్లో యాంటీ ర్యాగిం గ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని వైద్య ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. వైద్య కళాశా లల్లో ర్యాగింగ్ మాటే వినపడకూడదని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులకు ఆదేశించారు. కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులతో సత్ప్రవర్తనతో మెలిగే వాతావరణాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో తీసుకురావాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు సద్భావన, ఆహ్లాదపూర్వకమైన వాతావరణం కలిగించే బాధ్యత సీనియర్ విద్యార్థులు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులతో అభ్యంతరకరంగా, అసభ్యకరంగా, అనైతికంగా వ్యవహరించినట్లయితే అది ర్యాగింగ్ కిందకే వస్తుందని తెలిపారు.

***నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు, పోటీలు***

జాతీయ వైద్య కమిషన్ తాజాగా జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కళాశాలలు కూడా వీటి నిర్వహణ విజయ వంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాగింగ్ వ్యతిరేక సందేశాలను ప్రోత్సహించే సంస్థల నుంచి వీడియో సందేశాలను కూడా వినియోగించుకోవచ్చునని పేర్కొన్నారు. సదస్సులు, ఇంట రాక్టివ్ సెషన్‌లు, సెల్ఫీ కార్నర్ల వంటి కార్యక్రమాలు జరపాలన్నారు. విద్యార్థులు పూర్తిస్థాయిలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మంత్రి ఆదేశాలనుసరించి కళాశాలల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమాలు జరపాలని విశ్వవిద్యా లయం రిజిస్ట్రార్ వైద్య కళాశాలలకు పంపిన ఆదేశాల్లో స్పష్టం చేశారు.

చైతన్యరథం

# హజ్-2026 యాత్రకు 2649 దరఖాస్తులు

- ప్రభుత్వ చర్యలతో భారీగా పెరిగిన సంఖ్య
- 2019 తర్వాత ఏపీ నుంచి అత్యధిక యాత్రికులు
- విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంకు ప్రాధాన్యత
- న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్

అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం చేపట్టిన చర్యల తో హజ్-2026 యాత్ర కోసం 2649 మంది యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్నారని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. ఇందులో 2314 మంది అర్హులుగా గుర్తించినట్టు చెప్పారు. 2019 తర్వాత ఏపీ నుంచి హజ్ యాత్రకు వచ్చిన దరఖాస్తుల్లో ఇదే అత్యధిక దరఖాస్తులని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి నుంచి వెళ్లే వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. హజ్ -2025 యాత్రకు విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్య తగా ఎన్నుకుని తర్వాత సాంకేతిక కారణాల వల్ల హైదరాబాద్, బెంగళూరు కేంద్రాల నుంచి 72 మంది యాత్రికులు హజ్‌కు వెళ్లడం జరిగిందన్నారు. దిగ్విజయంగా హజ్ పూర్తి చేసి వచ్చిన ఈ హాజీలకు ఒక్కొక్కరికి లక్ష ప్రకారం 72 మందికి మంజూరు చేసి 24 గంటల వ్యవధిలోనే వారి బ్యాంకు అకౌంట్లకు మొత్తాన్ని జమ చేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని వెల్ల డించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం పునరుద్ధరణ, హజ్-2026కు దరఖాస్తు గడువు పెంపు విషయంల ముఖ్యమంత్రి చంద్రబాబు సకాలంలో జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో గన్నవరం పునరుద్ధరణతో పాటు, దరఖాస్తు గడువును కేంద్ర హజ్ కమిటీ పొడిగించిందన్నారు. గడువు పెంపు తో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను మొదటి ప్రాధాన్యతగా ఎన్నుకునేందుకు ప్రభుత్వ విస్తృత ప్రచారంతో హజ్-2026 దరఖాస్తుదారుల్లో 389 మంది యాత్రికులు విజయవాడ ఎంబా ర్కేషన్‌కు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. మరో 627 మంది యాత్రికులు రెండవ ప్రాధాన్యతగా ఎన్నుకున్నారని తెలిపారు. మొత్తం దరఖాస్తుదారుల్లో 128 మంది యాత్రికులు 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు ఉన్న వారని తెలిపారు. విజయవాడ కేంద్రాన్ని ఎన్నుకుని హజ్ యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసినవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందించడంతో హజ్-2026 యాత్రికుల నుంచి విజయవాడ ఎంబార్కేషన్ ఎన్నుకోవడానికి విశేషమైన స్పందన లభించిందని తెలిపారు. హజ్-2025కు ఏపీ నుంచి 1618 మంది హాజీలు వెళ్లగా వీరందరి సౌకర్యాల కోసం తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, సమన్వయంతో ఏపీ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. 2026 హజ్‌కు విజయవాడ ఎంబార్కేషన్ పునరుద్ధరణ, మొదటి ప్రాధాన్యతగా దీనికి విశేష స్పందన లభించడంతో కూటమి ప్రభుత్వం మరింత పకడ్బందీగా, విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.



## సీఎస్‌లతో కేంద్ర కేబినెట్ కార్యదర్శి సమీక్ష

- 5వ జాతీయ సమావేశం ఏర్పాట్లపై చర్చ
- వివిధ చట్టాల డీ రెగ్యులేషన్‌పై సూచనలు
- ఫీడ్ బ్యాక్ నివేదికలు అప్లోడ్ చేయాలని ఆదేశం



అమరావతి (చైతన్యరథం): త్వరలో జరగనున్న 5వ జాతీయ చీఫ్ సెక్రటరీల సమావేశం ఏర్పాట్లు, వివిధ చట్టాల డీ రెగ్యులేష న్ తదితర అంశాలపై సోమవారం ఢిల్లీ నుంచి కేబినెట్ కార్యదర్శి టి.వి.సోమనాథన్ వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, కేంద్ర పాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేటర్లతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేబినెట్ కార్య దర్శి సోమనాథన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న 5వ జాతీ య చీఫ్ సెక్రటరీల సమావేశానికి సంబంధించి ఏర్పాట్లలో భాగంగా గత సమావేశానికి చెందిన ఫీడ్ బ్యాక్ నివేదికలను కంపైల్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. అలాగే రానున్న సమావేశానికి ప్రతి రాష్ట్రం నుంచి స్టేట్ స్పెసిఫిక్ అంశాలకు సంబంధించి 5 స్టేట్ స్పెసిఫిక్ నివేదికలను సమర్పించాలని అన్నారు. వివిధ నివేదికలను కంపైల్ చేసి అప్లోడ్ చేసేందుకు వీలుగా ఇంకా కొన్ని రాష్ట్రాలు నోడల్ అధికారిని నియమిం చలేదని వెంటనే నియమించాలని ఆదేశించారు. అనంతరం దేశవ్యా ప్తంగా వివిధ చట్టాల డీరెగ్యులేషన్ పర్యవేక్షణకు నియ మించబడిన కేబినెట్ డీరెగ్యులేషన్ సెల్ ద్వారా ఇప్పటివరకు చేపట్టిన చట్టాల సరళీకరణ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సమా వేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడు తూ ఇప్పటికే 21 అంశాలకు సంబంధించి నివేదికలను సమ ర్పించామని తెలిపారు. ఈ సమావేశంలో హెూం, ఎంఏయూడీ శాఖల ముఖ్య కార్యదర్శులు కుమార్ విశ్వజిత్, ఎస్.సురేశ్ కుమార్, ఐఅండ్ఐ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, లేబర్ కమిషనర్ శేషగిరి బాబు, న్యాయశాఖ అదనపు కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లాల పేర్ల మార్పుపై మంత్రుల కమిటీ తొలి భేటీ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో జిల్లాల పేర్లు, సరిహ ద్దుల మార్పులపై ఏర్పాటైన జీవోఎం తొలి భేటీ బుధవారం జర గనుంది. ఉదయం 11 గంటలకు వెలగపూడి సచివాలయంలో ని రెండో బ్లాక్‌లో సమావేశం అవుతారు. జిల్లా, మండల, గ్రామాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఇప్పటికే ప్రభుత్వానికి ప్రజల నుంచి భారీగా వినతులు వచ్చాయి. గత వైసీపీ ప్రభు త్వంలో అడ్డదిడ్డంగా జిల్లాల పునర్విభజన జరిగింది. కొత్తగా ఏర్పడ్డ జిల్లా లకు పేర్లు కేటాయింపులోనూ వివాదాలు చోటు చేసుకున్నాయి. వీటిని సరిచేసేందుకు ఏడుగురు మంత్రులతో ప్రభుత్వం జీవోఎం ఏర్పాటు చేసింది. ఈ మంత్రుల కమిటీలో అనగానితో పాటు మం త్రులు నారాయణ, అనిత, బీసీ జనార్దన్‌రెడ్డి, నిమ్మల రామానా యుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. ఈ సమావేశం సమయంలో జిల్లా, మండల, గ్రామ పేర్లు, సరి హద్దుల మార్పులపై ప్రజలు, ప్రజా ప్రతినిధులు తమ వినతులను జీవోఎంకు సమర్పించవచ్చు.

## చేనేతలకు చేయూతతో మాట నిలుపుకున్నాం

- విద్యుత్ సబ్సిడీ అమలుతో వారికి మేలు
- చేనేత భరోసాతో ప్రతినెలా రూ.25 వేలు ఇస్తాం
- త్రిఫ్ట్ ఫండ్‌ను కూడా పునఃప్రారంభించనున్నాం
- చేనేత యువతకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం
- బందరు చేనేత వస్త్రాలకు ప్రపంచ గుర్తింపు తెద్దాం
- చేనేతల అభినందన సభలో మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): మనిషికి సంస్కృతిని నేర్పిన చేనేత వృత్తిని కాపాడు కోవడానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని గనులు,భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీ పట్నంలోని చిన్నాపురం గ్రామంలో చేనేత కార్మికులతో కలిసి 100 అడుగుల చీరతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌క ల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిం చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూనిట్ల విద్యుత్ సబ్సిడీ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చేనేత కాలనీలో బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు 500 యూని ట్ల ఉచిత విద్యుత్ అమలు చేసినందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వర్గాలు ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీలు నిర్వహించడం సంతో షంగా ఉందన్నారు. యాంత్రీకరణ పెరిగిపోవడంతో చేనేత కార్మికులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి చేనేత కార్మికులకు చేనేత భరోసా ద్వారా ప్రతినెలా రూ.25 వేల చొప్పున ఇవ్వబో తున్నామని తెలిపారు. అదే సమయంలో త్రిఫ్ట్ ఫండ్ కూడా పున: ప్రారంభించనున్నామని వివరించారు. గత ఐదేళ్ల చేనేత కార్మికుల కు అందాల్సిన సదుపాయాలు, ఇన్సూరెన్స్, త్రిఫ్ట్ ఫండ్ నిలిపివేశా రు..కూటమి అధికారంలోకి రాగానే సొసైటీలకు ప్రాధాన్యం కల్పిస్తోంది.. పాత బకాయిలు రూ.5 కోట్లు కూడా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. జిల్లాలో రూ.10 కోట్ల వరకు బకాయిలున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.100 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. వాటిని చెల్లించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. చేనేత రంగంలోకి కొత్త వారు రావడం లేదు. యువతకు చేనేతపై శిక్షణ ఇచ్చేందుకు అవసరమై తే ఇక్కడే శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. గతంలో తెలుగు రాష్ట్రాలలోని చేనేత వృత్తిని అనేక ప్రాంతాల్లో పరిశీలించాను. అంతకు మించిన క్లస్టర్లను ఇక్కడే ఏర్పాటు చేసేలా నేను కృషి చేస్తాను. మన బందరు చీరలకు ప్రపంచ స్థాయిలో బ్రాండింగ్ కల్పించేందుకు ప్రభుత్వం నుంచి మద్దతు కూడగడదామని పేర్కొన్నారు.

## రైల్వేకోడూరులో శీతల గిడ్డంగులకు చర్యలు

- రైతాంగానికి మేలు చేసేలా పనిచేయాలి
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారానికి హాజరు

రైల్వేకోడూరు/రాయచోటి(చైతన్యరథం): పదవిని బాధ్యతగా స్వీకరించి రైతాంగానికి అంకితభావంతో కృషి చేయాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవా రం రైల్వే కోడూరులోని కడప-చెన్నై మెయిన్ రోడ్డులో రాజ్ రెసిడెన్సీలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాస్, కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి, మార్కెటింగ్ కమిటీ ఛైర్ పర్సన్ వరలక్ష్మి, వైస్ ఛైర్మన్ శివయ్య, బోర్డు డైరెక్టర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరుకు నూతనంగా ఎంపికైన వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్‌గా వరలక్ష్మి, వైస్ ఛైర్మన్ శివయ్య ఇతర సభ్యులను ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే కోడూరులో శీతల గిడ్డంగుల ఏర్పాటుకు ప్రభుత్వంతో చర్చిం చి చర్యలు తీసుకుంటానని తెలిపారు.



కమిటీ సభ్యులు కొత్త ఆలో చనలతో మార్కెటింగ్ ఆదాయాన్ని పెంచే దిశలో ఆలోచించాలన్నా రు. జిల్లాలోని 11 ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి నిత్యావసర వస్తు వులు సక్రమంగా వెళుతున్నాయా లేదా అన్న అంశాలను ఇంటెన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ద్వారా సేకరిస్తున్నామన్నారు. వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ వరలక్ష్మి మాట్లాడుతూరైతుల సంక్షేమం, పంట లకు గిట్టుబాటు ధర కల్పించడం, మార్కెట్ యార్డ్ సదుపాయాల అభివృద్ధి, పారదర్శక విధానాల అమలుపై కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు, అధికార ప్రతినిధు లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నేతన్న,గౌడన్నలు

చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్న, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్మికులు సోమవారం పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించిన తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నెల 7వ తేదీ నుంచే చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటించడంతో పాటు... చేనేత వస్త్రాలపై చెల్లించాల్సిన 5 శాతం జీఎస్టీని ప్రభుత్వం రీఎంబర్స్ చేస్తున్నట్లు ప్రకటించింది. నేతన్న భరోసా పథకం కింద చేనేత కుటుంబాలకు ఏటా రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని భరోసా కల్పించింది.

గీత కులాల ఆర్థిక ప్రగతి లక్ష్యంగా వారికి మద్యం షాపుల్లో రిజర్వేషన్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటూ... రాష్ట్రంలోని యాత, గౌడ్, ఈడిగ, గౌడ , గామల్ల, కలాలీ, గౌండ్ల, శ్రీశయన, శెగిడి, శెట్టిబలిజ కులాలకు మొత్తం 335 మద్యం దుకాణాలను (10 శాతం) కేటాయించింది కూటమి ప్రభుత్వం. ఇప్పుడు బార్లలో కూడా 10 శాతం కేటాయించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీలకు టీడీపీ ఎల్లపుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా బీసీ నేతలు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు.


రేపల్లెలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీడీపీ శ్రేణులు


వేమూరు నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ కార్యకర్తలు


ఆచంటలో గౌడ సంఘాల నేతలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే పితాని


మంగళగిరిలో మగ్గంపై చేరలు నేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు


మచిలీపట్నంలో చేనేత మగ్గంపై చీర నేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర


నూలు తీస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తదితరులు


కాకినాడలో మగ్గంపై నూలు తీసున్న ఎమ్మెల్యే వనమాడి కొండబాబు


కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత


పెనమలూరులో పాలాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్


పి. గన్నవరంలో కూటమి నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నేతలు


చింతలపూడి నియోజకవర్గంలో పాలాభిషేకం నిర్వహిస్తున్న టీడీపీ నేతలు


ఏలూరులో రాట్నంతో నూలు తీస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలు



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న కొనకళ్ల నారాయణరావు


చీరాలలో నేతన్న కష్టాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య


ప్రభుత్వానికి సంఘీభావం తెలుపుతున్న నేతన్నల ర్యాలీ

# అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారిపై ప్రత్యేక దృష్టి సారించడండి

**●అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం**

**●ప్రారిశుద్ధ్య నిర్వాహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేదిలేదు**

**●టెక్కలిలో ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): కేంద్రంలో అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టిన యజమానులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. సోమవారం టెక్కలి పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టెక్కలి కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ప్రధానంగా పారిశద్ధ్యం నిర్వాహణలో ఎక్కడ రాజీ పడకుండా ఉండాలని అధికారులు ఈ విషయంలో అలసత్వం వహించరాదని హెచ్చరించారు. విద్యుత్తు సౌకర్యంలో అంతరాయం లేకుండా చూడాలని, అన్ని వీధుల్లో వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ భవనాల్లో దుకాణాలు నడుపుతున్న యజమానులు సకాలంలో అద్దె చెల్లించే విధంగా చూడాలని సూచించారు. మొత్తం 58 దుకాణాలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. సకాలంలో చెల్లించన వారిపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చేల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయ మార్గం వచ్చే విధంగా అధికారులు చొరవతో తీసుకోవాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని అన్నారు. టెక్కలి ఆర్డీవో కార్యాలయంలో అర్హత ఉన్నవారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నాను. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

వైద్యులు సామాజిక బాధ్యతగా విధులు నిర్వహించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం 8.30 గంటలకు టెక్కలి కేంద్రంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలనను స్వయంగా పరిశీలించారు. హాజరు పట్టికలో సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓపి విభాగం, అత్యవసర విభాగం, జనరల్ వార్డ్, ఎముకల విభాగంతో పాటు అన్ని వార్డులను స్వయంగా పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అన్ని విభాగాల్లోని ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, పారిశుధ్య నిర్వహణను నిశితంగా గమనించారు. వైద్యుల పనితీరులో స్పష్టమైన మార్పు రావాలన్నారు. అనంతరం వైద్యులు, స్టాఫ్ నర్సులు, సిబ్బందితో ఆసుపత్రిలోని సమీవేశ మందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# చేనేత భవనానికి భీమిలిలో స్థలం

**●నేతన్నలకు కూటమి ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే గంటా**



భీమిలి (చైతన్యరథం): చేనేత వృత్తుల వారి కమ్యూనిటీ హాల్ కోసం భీమిలిలో స్థలాన్ని కేటాయిస్తానని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. తగరపువలసలోని శ్వేతా కన్వెన్షన్ లో సోమవారం ఏర్పాటు చేసిన "నేతన్నల నేస్తంగా కూటమి ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వ్యవసాయం తర్వాత పెద్ద రంగమైన చేనేతకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. చాలా నైపుణ్యంతో కూడుకున్న నేత పని చేసే వారిని చేనేత కార్మికులుగా కాకుండా చేనేత కళాకారులుగా సంభోదించాలని కోరారు. జాతీయ చేనేత దినోత్సవం నాడు దేశంలో ఎక్కడా లేని విధంగా నేతన్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక వరాలు ప్రకటించారని తెలిపారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు అందిస్తామని.. వస్త్రాల అమ్మకాలపై విధిస్తున్న 5 శాతం. జి.ఎస్.టి.ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని.. విజయవాడలో చేనేత మ్యూజియం ఏర్పాటు చేస్తామని.. వివరించారు. చేనేత రంగానికి ప్రాధాన్యమిస్తామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని ప్రశంసించారు. విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు విద్యార్థుల స్కూల్ యూనిఫారాల బాధ్యతను అప్కోకు అప్పగించానని చెప్పారు. చేనేత వృత్తి కారణంగా చేనేత కళాకారులు త్వరగా అనారోగ్యం పాలవుతున్నారని, నేతన్నల దయనీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పెన్షన్ అందజేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర చేనేత కళాకారులకు జాతీయ స్థాయిలో పది అవార్డులు వచ్చాయన్నారు.

# కూటమి ప్రభుత్వంలో చేనేతలకు, మగ్గాలకు ఉచిత విద్యుత్

● సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే వనమాడి



కాకినాడ (చైతన్యరథం): ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం చేనేతన్నలకు కూటమి ప్రభుత్వం చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని, చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరించడం జరుగుతుందని, నేతన్న భరోసా సంవత్సరానికి రూ.25,000 పథకాన్ని అమలు జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు గాను సోమవారం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు పప్పు దుర్గా రమేష్, కాకినాడ పట్టణ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు వింజమూరి వెంకట సుబ్బారావు (చినబాబు) ఆధ్వర్యంలో కాకినాడ సిటీ నియోజకవర్గం పరిధిలో చేనేతలతో కాకినాడ స్మార్ట్ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా Thank you CBN Sir అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు చెబుతూ ముందుగా చేనేత మాగ్గానికి పూజ చేసి, ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం 100 అడుగుల చేనేత చీరపై Thank you CBN Sir నినాదంతో మెయిన్ రోడ్ నందు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వనమాడి కొండబాబు మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం చేనేత వర్గాలకు చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్, చేనేత వస్త్రాలపై 5% జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరించడం జరుగుతుందని, నేతన్న భరోసా (సంవత్సరానికి 25000) పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, చేనేత జాతీయోద్యమ నాయకుడు ప్రగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన భారీ విగ్రహాన్ని మంగళగిరి నేతన్న సెంటర్ వద్ద నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగిందన్నారు. చేనేతలకు ఎల్లప్పుడు అండగా ఉంటూ చేనేతల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, కూటమి విజయంలో చేనేత వర్గ ప్రజలు కీలక పాత్ర పోషించడం జరిగిందిని పేర్కొన్నారు.

# పెడనలో రైతన్నల భారీ ట్రాక్టర్ ర్యాలీ...



పెడన (చైతన్యరథం): నియోజకవర్గంలో వేలాది మంది రైతులతో భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ పెడన నియోజకవర్గంలోని పెద్దఎత్తున వేలాది మంది రైతులు భారీ ట్రాక్టర్ల ర్యాలీని పెడన పట్టణ పురవీధుల గుండా నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి ట్రాక్టర్లపై రైతులు తరలివచ్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో భారీ బహిరంగ సభ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



రాజోలు (చైతన్యరథం): గీత కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం గీత కులాలకు మద్యం షాపుల్లో 10 శాతం కేటాయించిన చంద్రబాబునాయుడు గీత కులాలు మరింత అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో బార్లలో కూడా 10 శాతం కేటాయించినందుకు, అలాగే లైసెన్ ఫీజులో 50 శాతం రాయితీ ఇచ్చినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు ఆదేశానుసారం రాజోలు నియోజకవర్గం లక్కవరం సెంటర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే దేవ ప్రసాద్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు గీత కార్మికులు సంఘ నేతలులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... రాష్ట్రంలో వైన్ షాపుల్లో 340 షాపులు కల్లుగీత కార్మికులకు అందించారు. గీత కార్మికుల కులస్తుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. గీత కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు.

# మంచి చేసే కూటమి ప్రభుత్వంను ఆశీర్వదించండి : మంత్రి నిమ్మల

●34 మందికి 22.39 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రంలో మంచి చేసే కూటమి ప్రభుత్వం ను అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని.. ముఖ్యమంత్రి చంద్రబాబు మానవత్వంతో పేద వర్గాలకు వైద్య ఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు ఆయన కార్యాలయంలో నియోజకవర్గంలో పేద వర్గాలకు వైద్య ఖర్చు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిగా 34మందికి రూ22.39 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నాడు జగన్ ఐదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధులను సైతం పక్కదోవ పట్టించి పేదలకు వైద్యాన్ని పూర్తిగా దూరం చేశాడన్నారు. పేదలకు వైద్య సాయం అందించలేక మానవత్వాన్ని మరిచిన వ్యక్తి జగన్ అని పేర్కొన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే ఏడాది కాలంలో 6 కోట్లు వరకు అందించమన్నారు. వారం వారం పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి సహాయంగా వైద్యానికి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి వర్గాలు వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ సాయం కోసం ఒకసారి దరఖాస్తు చేసుకుంటే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా మంజూరు అయిన తర్వాత పిలిచి ఇస్తున్నామని చెప్పారు.

# జాతీయభావం పెంపొందాలి... హర్‌ఘర్ తిరంగాలో ఎమ్మెల్యే వేగుళ్ళ

● మండపేటలో 500 అడుగుల పొడవు జాతీయ పతాకం ర్యాలీ



మండపేట (చైతన్యరథం): భారతీయులు ప్రతీ ఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం సోమవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ర్యాలీని వీరు ఇరువు కలిసి ప్రారంభించారు. రథం సెంటర్ నుండి కలువ పువ్వు సెంటర్ పుర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, మెప్మా ఆర్.పి లు, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది, వార్డు సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులతో ఊరేగింపుగా సుమారు 500 అడుగులు పొడవు ఉన్న జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ... కేంద్రం ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా ఓ పవిత్ర మైన కార్యక్రమం అన్నారు. మనదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో నేతలు త్యాగాలు చేసి బ్రిటిషర్ల గుండెల్లో నిద్రపోయారన్నారు. అటువంటి మహానుభావులను స్మరించుకుంటూ ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవెయ్యాలన్నారు. ప్రతీ ఒక్కరి గుండెల్లో జాతీయ భావం పుట్టుకురావాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కోన సత్యనారాయణ, 17వ వార్డు కౌన్సిల్ సభ్యులు కాళ్ళకూరి స్వరాజ్య భవాని శ్రీనివాస్, సిరంగు ఈశ్వరరావు, మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే శాఖ నుంచి త్వరితగతిన నిధులు మంజూరు చేయించండి

● ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కోరిన ఎంపీ కేశినేని శివనాథ్



ఢిల్లీ (చైతన్యరథం): పాకిస్తాన్ ఉగ్రవాదులపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, సహచర టీడీపీ ఎంపీలతో కలిసి సోమవారం పార్లమెంట్‌లోని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే అందరూ ఎంపీలు ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు పీఎం మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులను త్వరితగతిన మంజూరు చేసి రాష్ట్రాభివృద్ధికి దోహదపడుతున్నందుకు టీడీపీ ఎంపీలందరూ కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రధానమంత్రి నరేంద్రమోదీని అమృత భారత్ 2.0 కింద విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు అవసరమైన రూ.850 కోట్లు నిధులు నీతి ఆయోగ్ ద్వారా ఆమోదం చేయించినందుకు ప్రత్యేకంగా పీఎం నరేంద్రమోదీ దన్యవాదాలు తెలిపారు. అలాగే నీతి ఆయోగ్ ఆమోదం తెలిపిన నిధులు రైల్వే శాఖ నుంచి త్వరితగతిన మంజూరు చేయించాలని కోరారు.

# తాడేపల్లి ప్యాలెస్‌లో ఓట్లకు రేట్లు ఫిక్స్.. వ్యూహ కర్తలతో కోట్ల పంపకాల ప్లాన్ : టీడీపీ నేత దేవినేని ఉమా



అవనిగడ్డ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పులివెందుల, ఒంటిమిట్టలో జరుగుతున్న జడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ అరాచకాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమవారం కృష్ణాజిల్లా కోడూరులో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "పులివెందులలో అవినాష్ రెడ్డిని భుజాన వేసుకొని జగన్ రెడ్డి వీరంగం సృష్టిస్తున్నారు. న్యాయం, ధర్మంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుంటే, జగన్ ఎదురుదాడి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు," అని దేవినేని ఉమా ధ్వజమెత్తారు. "14 నెలలుగా డిశ్చార్జి పిటిషన్లు వేసుకుంటూ కోర్టు మెట్లు ఎక్కని జగన్, ఈ రోజు విలువలు, ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదం. వైసీపీ పెట్టిన కేసుల వల్ల నేను, మా పార్టీ నేతలు ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం," అని ఆయన విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్‌లో వ్యూహకర్తలను పెట్టుకొని, జడ్పీటీసీ ఎన్నికల్లో ఓట్ల కోసం డబ్బు పంచే ప్లాన్‌ను జగన్ రెడ్డి రచించారని దేవినేని ఆరోపించారు. "ఏ ఓటుకు ఎంత ఇవ్వాలి, ఏ ఊరికి ఎన్ని కోట్లు పంపాలో జగన్ ప్లాన్ చేసుకున్నారు. ఎలక్షన్ కమిషన్, పోలీస్ యంత్రాంగంపై పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. గతంలో ఇదే యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని అరాచకాలు చేసిన జగన్, ఇప్పుడు వారిపై నీతి ఉపన్యాసాలు ఇస్తున్నారు," అని ఆయన సెటైర్లు వేశారు.

# కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉంది

**●రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



చల్లపల్లి (చైతన్యరథం): కేడీసీసీ బ్యాంక్ దేశంలో అత్యుత్తమ స్థానంలో ఉందని రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం చల్లపల్లి బైపాస్ రోడ్డులో అశోక్ నగర్ వద్ద రూ.కోటి 58 లక్షలతో నూతనంగా నిర్మించిన కేడీసీసీ బ్యాంక్ చల్లపల్లి శాఖ స్వంత భవనం ప్రారంభోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి రవీంద్ర, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ విచ్చేసి నూతన భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... వైసీపీ హయాంలో రైతులు లేని సంఘాలు, రైతులు కాని వారితో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను నాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అసలైన రైతులతో త్రిసభ్య కమిటీలు ఏర్పాటు చేసి సహకార వ్యవస్థను గాడిలో పెట్టేందుకు కృషి చేస్తోందన్నారు. ఎరువులు అవసరానికి మించి వినియోగించవద్దని సూచించారు.

ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ... స్వతంత్ర పోరాట సమయంలోనే సహకార ఉద్యమం ఉవ్వెత్తున సాగిందన్నారు. దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ, సహకార వ్యవస్థ ఏర్పాటుతోనే గ్రామాల అభివృద్ధి, తద్వారా దేశాభివృద్ధి సాధించాలని మహాత్మా గాంధీ నిర్దేశించిన స్వాతంత్ర ఉద్యమ లక్ష్యం అన్నారు. మహాత్ముని లక్ష్యసాధనకు అనుగుణంగా ఎంతోమంది కృషి చేసి సహకార వ్యవస్థకు ఆద్యులు పూజ్యులు అయ్యారన్నారు. దేశంలో సహకార వ్యవస్థకు పితామహుడు జవహర్ లాల్ నెహ్రూ అయితే, కృష్ణ జిల్లాలో భోగరాజు పట్టాభి సీతారామయ్య ఆంధ్రాబ్యాంక్, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్, ఆంధ్రా ఇన్సూరెన్స్ కంపెనీ స్థాపించి మూడు సంస్థలను ఉజ్వల స్థితికి తీసుకెళ్లి, వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. ఇంతటి మహోన్నత వ్యవస్థను కాపాడగల సమర్థత మహోన్నత వ్యక్తి నెట్టెం రఘురాంకే సాధ్యం అని గుర్తించి కూటమి ప్రభుత్వంలో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ... కేడీసీసీ బ్యాంకును దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పని చేస్తామన్నారు. కేడీసీసీ బ్యాంక్ స్థాపించిన నాటి నుంచి నేటివరకు లాభాలబాటలోనే ఉందన్నారు. కేడీసీసీ బ్యాంకును మరింతగా అభివృద్ధి చేసి రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం రైతులకు రైతు నేస్తం, దీర్ఘ కాలిక రుణాలు రూ.1,54,77,000లు మంజూరు చెక్ ఆవిష్కరించారు.

# కల్లుగీత కార్మికులకు 10 రిజర్వేషన్లు కేటాయించడం హర్షణీయం

**● రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**



నూజివీడు (చైతన్యరథం): కల్లుగీత కార్మికులకు మద్యం షాపులలో కూటమి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించినందుకు గాను నూజివీడు నియోజకవర్గ కల్లు గీత కార్మికులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేసిన అనంతరం సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూల దండలు వేసిన తదనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గురుమూర్తి మాట్లాడుతూ... రాష్ట్రంలో కల్లు గీత కార్మికులను ఆదుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించడం ద్వారా మా జాతి ఆర్థికంగా ఎంతో ఎదగవచ్చన్నారు.ఏలూరు జిల్లాలో దీని ద్వారా 14 షాపులు, నియోజకవర్గ పరిధిలో 4 మద్యం దుకాణాలు లభించాయని తద్వారా మా గీత కార్మిక కుటుంబాలు ఎంతో సంతోషంగా ఉన్నాయన్నారు. త్వరలో బార్లకు కూడా కేటాయింపు జరుగుతుందన్నారు. నియోజకవర్గములో ఇప్పటికీ కొత్తగా 89 కల్లుగీత కార్మికుల గుర్తింపు కార్డులు మంజూరయ్యాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గీత కార్మికుడు చెట్టు నుండి పడి మరణిస్తే రూ.5లక్షలు చంద్రన్న బీమా కింద ఆర్థిక సహాయం అందించామని అన్నారు.గీత కార్మికులు ప్రమాదంలో అంగవైకల్యం ఏర్పడితే వయసుతో నిమిత్తం లేకుండా పింఛను అందిస్తున్న కూటమి ప్రభుత్వం అన్నారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకూ ఉన్న సముద్ర తీరాన తాడి చెట్లను పెంచి గీత కార్మికులకు చేయూతనిస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తాడిచెట్లకు పన్ను చెల్లింపు రద్దు చేసి గీత కార్మికులను ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని తెలియజేసారు. గతంలో గీత కార్మికులకు రూ.100 కోట్లు కల్లుగీత కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీతో రుణాలు అందించామని అన్నారు. రాష్ట్రంలో 1.6లక్షల కల్లుగీత సహకార సమాఖ్య సంఘాలకు సుమారు రూ.3.44.కోట్ల మేర లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్రంలో ఆనాడు 20 శాతం చట్ట సభల్లో రిజర్వేషన్ అన్న ఎన్టీఆర్ కల్పిస్తే, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 34 శాతం రాజకీయంగా రిజర్వేషన్ కల్పించారని, ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి 10 శాతం రిజర్వేషన్ తగ్గించి, 16,300 మందికి పదవులు పోయే విధంగా చేశారని ఎద్దేవా చేశారు.

# ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తూ, గుడివాడ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. గుడివాడ మరియు పరిసర ప్రాంతాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు తమ సమస్యల అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందజేశారు. సంబంధిత శాఖల అధికారులకు ఫోన్లు చేసిన ఎమ్మెల్యే రాము... పలు సమస్యలను తక్షణమే పరిష్కరించారు. ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని... కలిసిన వారికి ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. సమస్యలపై స్పందిస్తూ భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే రాముకు ప్రజానీకం ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజా శ్రేయస్సే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ అభివృద్ధితో పాటుగా, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తున్నానన్నారు. గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,రూరల్ అధ్యక్షుడు వాసే మురళి, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, పెద్దు వీరభద్రరావు ఈ కార్యక్రమంలో పాల్గొనగా.... జనసేన నాయకులు పాలంకి సారథి, శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్ మరియు సభ్యులు, ఫిషర్మెంట్ సొసైటీ నాయకులు, పలు అసోసియేషన్ల పెద్దలు, కార్మిక సంఘాల నాయకులు, గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రజానీకం, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృషి



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 34వ డివిజన్‌లోని కోబాల్డ్‌పేట్ ప్రాంతం ఎప్పటి నుంచో అభివృద్ధి పనులకు నోచుకోక వెనుకబడిన ప్రాంతంగా ఉన్నప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి డివిజన్‌కి సమాన ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తున్నామని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. సోమవారం కోబాల్ట్‌పేటలో రెండు ప్రధాన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... 34 డివిజన్‌లోని 3వ లైన్ నుండి 1వ లైన్ వరకు, కోబాల్ట్‌పేట్ మెయిన్ రోడ్ వెస్ట్ సైడ్ వరకు సిసి డ్రెయిన్ మరియు కల్వర్టుల నిర్మాణానికి రూ.26.60 లక్షలు, అదే విధంగా హవామంజిల్ నుండి పరిమళ మెడికల్ షాప్ వరకు సిసి డ్రెయిన్ మరియు కల్వర్టుల నిర్మాణానికి రూ. 28.20 లక్షలు మొత్తం : రూ.54.8 లక్షల పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో "ప్రజా సమస్యలను పరిష్కరించడమే మా విధానం. కోబాల్ట్‌పేట్‌లో ప్రధానంగా ఉన్న కుక్కల సమస్య, బ్లాక్ అయిన డ్రైన్ల సమస్యలు, ఎలిమెంటరీ స్కూల్స్ దగ్గర పిల్లల భద్రత కోసం స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు వంటి అంశాలను మేయర్ దృష్టికి తీసుకువెళ్తామని, త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు," కూటమి ప్రభుత్వం ప్రతి మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తోంది. కోబాల్ట్‌పేట్ ఇక వెనకబడిన డివిజన్ కాదు అభివృద్ధి, ఆధునిక సౌకర్యాల దిశగా దూసుకుపోతుంది," అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర, తాళ్ళ వెంకటేష్ యాదవ్,షేక్ అన్వర్, మానుకొండ శివ ప్రసాద్,బూసి రాజలత, సుభాని, ముప్పా వేణు, గుణ్ణం ప్రసాద్ మరియు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతా సుఖీభవా... చంద్రబాబు జయీభవ

**● రైతులు మహిళలతో కలిసి ట్రాక్టర్ నడిపిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): అందరి కడుపు నింపే రైతన్నకు ఏ కష్టం రాకూడదని, శ్రమతో సేద్యం చేస్తూ.. రక్తంతో పంటలు పండిస్తున్న అన్నదాతకు అండగా నిలిచి, అతనికష్టంలో కొంతైనా పంచుకోవాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నదాతా సుఖీభవ పథకం ప్రవేశపెట్టారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదలచేసిన అన్నదాతా సుఖీభవం పథకం ఆర్థిక సాయం రైతుల్లో ఆనందాన్ని నింపిందన్న ప్రత్తిపాటి.. పంటలకు గిట్టుబాటు ధర సహా అన్ని అంశాల్లో ఆరుగాలం శ్రమించే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటే, ఆ శ్రమజీవులు నేల నుంచి బంగారం పండిస్తారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. సోమవారం చిలకలూరిపేట మండలం మురికిపూడిలో జరిగిన అన్నదాతా సుఖీభవ విజయోత్సవ వేడుకకు హాజరైన ప్రత్తిపాటి 100 ట్రాక్టర్లతో చేపట్టిన ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతుల్ని ఉత్సాహపరిచారు. అనంతరం అన్నదాతలతో కలిసి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు ధాన్యంతో అభిషేకం చేసిన అనంతరం ప్రత్తిపాటి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావంలోనే రైతు కష్టానికి చిహ్నమైన నాగలి ఉందని, స్వర్గీయ ఎన్టీఆర్ రైతులకష్టాన్ని గుర్తించిన నాయకుడు కాబట్టే.. తన పాలనలో రైతాంగానికి ఎంతో మేలుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. ఇన్ పుట్ సబ్సిడీలు, ఉచిత విద్యుత్ అందించిన అన్నగారు రైతులకు అన్నివేళలా అండగా నిలిచారని చెప్పారు.

**రైతుల్ని ఆదుకోవడంలో చంద్రబాబు చేతికి ఎముక లేదు**

చంద్రబాబు పాలన నిజంగా రైతులకు స్వర్ణయుగమన్న ప్రత్తిపాటి.. రైతులు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేనప్పుడు ముఖ్యమంత్రి ఎన్నో సందర్భాల్లో ప్రభుత్వం ద్వారా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకున్నారన్నారు. తాజాగా మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు జరిపించిన చంద్రబాబు, రైతులు నష్టపోకుండా అన్నిచర్యలు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వం బకాయిపెట్టిన ధాన్యం కొనుగోళ్ల సొమ్ము రూ.1674కోట్లను చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే రైతులకు చెల్లించారన్నారు. పొగాకు కొనుగోళ్లతో పాటు మామిడి, మిర్చి, కోకో, టమాటా ఉత్పత్తుల్ని ప్రభుత్వమే కొని రైతుల్ని ఆదుకుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సమస్యలున్నప్పటికీ రైతులకు అందించే సాయం విషయంలో మాత్రం చంద్రబాబు చేతికి ఎముక లేకుండా వ్యవహరిస్తున్నారని ప్రత్తిపాటి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త జయరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ఆన్‌వీల్స్ ఇంటి వద్దకే వైద్యం



## ప్రారంభించిన మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): నారాయణ హాస్పిటల్ ఆన్ వీల్స్ ... ఇంటివద్దకే వైద్యం వాహనాలను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు. నగరంలోని జెండావీధి షాదీ మంజిల్ వద్ద మొబైల్ వైద్యశిబిరం నారాయణ హాస్పిటల్స్ యాజమాన్యం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ పట్టణాలకే కాకుండా పల్లెలకి కూడా మెరుగైన వైద్యసేవలు అందించాలని నారాయణ హాస్పిటల్ సంకల్పించిందన్నారు. అందుకోసం రెండు కోట్లతో నారాయణ హెల్ప్ ఆన్ వీల్స్ వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. ఆ వాహనంలో వైద్య సేవలు, పరీక్షలకు సంబంధించిన అన్ని సౌకర్యాలు ఉంటాయన్నారు. ఈ వాహనం ప్రతీ రోజూ ఒక డివిజన్‌కి వెళ్ళి నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అద్భుతమైన ఆలోచన చేసిన హాస్పిటల్ సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమీషనర్ నందన్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, నగర టీడీపీ అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.



# 16న తిరుమలలో గోకులాష్టమి ఆస్థానం

తిరుమల, (చైతన్యరథం): తిరుమలలో ఈ నెల 16వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుంచి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. 17న తిరుమలలో ఉట్లోత్సవాన్ని నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని ఉట్లను కొడుతూ భక్తులకు ఆనందాన్ని పంచుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 17న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జి సేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది. కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేసింది.

# అనునిత్యం ప్రజల్లో ఉండడమే మాకిష్టం

## నెల్లూరు రూరల్ నియోజకవర్గ టీడీపీ నేత కోటంరెడ్డి

నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ కావేరి నగర్, ఇందిరానగర్‌లో స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు స్థానిక నివాసితులతో కలసి టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే 20వ డివిజన్ లో 4.50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ శాసనసభ్యుడు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎల్లవేళలా ప్రజల ఆశీస్సులు ఉండాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రాష్ట్ర మంత్రివర్యులు పొంగూరు నారాయణకు నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చేజర్ల మహేష్ బాబు, కో- క్లస్టర్ ఇంచార్జ్ ఖాదర్ భాషా, 20వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు దారా మల్లి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం అంగనవాడీల సంఘం అధ్యక్షురాలు చీకవోలు శాంతి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాలకీర్తి శ్రీనివాసులు, నాయకులు అన్నంగి రమణయ్య, దిలీప్ రెడ్డి, పోతురాజు రవి, రవీందర్ రెడ్డి, కుంభ కిష్టయ్య, భాస్కర్ రెడ్డి, మాస శ్రీనివాసులు, పిచ్చి రెడ్డి, డేవిడ్ రాజా, నాథ ముని, నవీన్, బాల సిద్ధయ్య ఎం.సీ. సుబ్రహ్మణ్యం, శ్రీకాంత్, దయాకర్, దేవదానం, రమణయ్య, విష్ణు, వెంకటేష్, పోలయ్య, కోటయ్య, పద్మజ యాదవ్, అల్లం లక్ష్మి, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకల చెరువు మండలంలో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

# పెద్దారవీడు పీఏసీఎస్ అధ్యక్షుడిగా రాజేశ్వరరెడ్డి నియామకం



పెద్దారవీడు, (చైతన్యరథం): ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్‌పర్సన్‌గా చింతకుంట రాజేశ్వర రెడ్డి నియమితులయ్యారు. ఈ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ గుండంచర్ల గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల నాయకులు సోమవారం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పెద్దారవీడు మండల సొసైటీ చైర్ పర్సన్ గా తెలుగుదేశం పార్టీ గుర్తించి తమకు అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనాయకుడు మంత్రి నారా లోకేష్, ఎర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబుకు మండల నాయకులకు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.



వెలుగు ద్వారా ప్రభుత్వం చిట్టమూరు మండలంలోని 67 సంఘాలు, 694 మందికి మంజూరు చేసిన 7 కోట్ల 45 లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘాలకు అందిస్తున్న గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

# ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మారుస్తాం

## మునిసిపల్ మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి,పీ4 విధానంలో విడతల వారీగా నగరంలోని 54 పాఠశాలల అభివృద్ధి



నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 విధానంలో నగరంలోని 54 పాఠశాలల అభివృద్ధిని చేపడతానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ వెల్లడించారు. సోమవారం అయన నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. మూలాపేట ఏనుగు సుందర రామిరెడ్డి నగరపాలక ఉన్నత పాఠశాల, జెండావీధిలోని పెంద్యాల నారాయణమ్మ నగరపాలక బాలికోన్నత పాఠశాల, సంతపేటలోని ప్రభుత్వ ఆదర్శ ఉన్నత పాఠశాల, రంగనాయకుల పేటలోని పీఎమ్మార్ నగరపాలక ఉన్నత పాటశాల, జాకీర్ హుస్సేన్ నగర్‌లోని నగరపాలక ఉన్నత పాఠశాల, శెట్టిగుంటలోని యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగరపాలక ఉన్నత పాఠశాల, నవాపేటలోని బీవీఎస్ నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఎంతమంది పిల్లలు ఉన్నారు..? అదనపు గదుల నిర్మాణం కొరత ఎంత? ఫ్లోరింగ్, మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చివరిగా బీవీఎస్ బాలికల ఉన్నత పాఠశాల తనిఖీ చేసి మీడియాతో మాట్లాడారు. ఎన్సీసీ గ్రూప్ సహకారంతో వీఆర్ పాఠశాలను ఆధునీకరించామని అందులో అడ్మిషన్ పొందిన వాళ్ళు అధికశాతం నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని అన్నారు. ఎక్కువగా సర్వేపల్లి కాలువ కట్ట, పెన్నాకట్ట, జాఫర్ కట్టమీద నివాసితులు, కుసుమ హరిజన వాడకి చెందిన వాళ్ళు ఉన్నారని వివరించారు. వచ్చే జూన్ నాటికి నగరంలోని 13 పాఠశాలలనుపీ4 విధానంలో ఆధునీకరించి అందుబాటులోకి తీసుకువస్తానన్నారు. ఈ విషయమై పలువురు ఎన్నారైలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో చర్చించామన్నారు. గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, లారీ ఓనర్స్ అసోసియేషన్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారితో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి సతీమణి కూడా ఒక స్కూలు దత్తత తీసుకోవడానికి ముందుకు వచ్చారన్నారు. పీ4 విధానం బలవంతమైన చర్య కాదని ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు రావొచ్చని వెల్లడించారు. నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు 165 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. గతంలో ఉన్న బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.. రాష్ట్రంలో పేద విద్యార్థులు 15 లక్షల మంది వరకు ఉన్నారని, రానున్న 4 సంవత్సరాలలో వారి అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# ఆర్డీటీపై అమిత్ షా సానుకూల స్పందన

## టీడీపీ ఎంపీలతో కేంద్ర హెూం మంత్రిని కలిసిఆర్డీటీ సేవలకు సహకరించాలని కోరిన అనంత ఎంపీలు, ఎమ్మెల్యేలు

రు ఎంపీలు, ఎమ్మెల్యేలు

అనంతపురం కేంద్రంగా పనిచేస్తోన్న రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు ఎసీఆర్ఏ పునరుద్ధరణ విషయంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు కోరారు. సుమారు ఐదున్నర దశాబ్దాల కాలంగా పేదలకు సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల సేకరణకు సత్వరం అనుమతులు మంజూరు చేయాల్సి%శీ%దిగా విజ్ఞప్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం పార్లమెంట్ భవనంలో హెూమ్ మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి కే రామ్మోహన్ నాయుడు సారథ్యంలో పలువురు టీడీపీ ఎంపీలు, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు అమిత్ షాను కలిసి వినతిపత్రం సమర్పించారు. అత్యంత దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లా కేంద్రంగా దశాబ్ధాల కాలంగా ఆర్డీటీ ప్రజలకు సేవలందిస్తున్న విషయాన్ని వారు హెూంమంత్రికి వివరించారు. కులాలకు,మతాలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా ఆర్డీటీ సేవలందిస్తున్న విషయాన్ని టీడీపీ ప్రజా ప్రతినిధులు గుర్తు చేశారు. 2021 నుంచి ఆర్డీటీ కి విదేశీ విరాళాల సేకరణ కార్యక్రమానికి విఘాతం కలిగిన విషయాన్ని వారు ఆయనకు తెలిపారు. అందుబాటులో ఉన్న ఆర్డీటీ విదేశీ విరాళాల వినియోగంపై కూడా ఆంక్షలు విధించడం ఆ సంస్థ కార్యకలాపాలు కొనసాగించుటకు అవరోధంగా మారిందన్నారు. కేంద్ర హెూంమంత్రిత్వ శాఖ సూచన మేరకు ఎఫ్ సీఆర్ఏ పునరుద్ధరణకు ఆర్డీటీ మూణ్ణెల్ల కిందట తాజా దరఖాస్తును సమర్పించిందన్నారు. ఈ నేపథ్యంలో సదరు దరఖాస్తును పారిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని వారు అమిత్ షాను కోరారు. అనంతపురం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యంత మారుమూల ప్రాంతాల్లో ఆర్డీటీ విశేష సేవలందిస్తోందని వారు పేర్కొన్నారు. అలాంటి సంస్థ కార్యకలాపాలు మరింత విస్తృతం కాగలిగితే పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాజకీయాల మరకలంటని ఆర్డీటీ లాంటి స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రజా ప్రతినిధుల బృందం విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీస్తామని వారంలోపు తగిన నిర్ణయం తీసుకుంటామని హెూంమంత్రి అమిత్ షా వారికి హామీ ఇచ్చారు. కేంద్ర హెూంమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, సాన సతీష్ బాబు, బికె పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీతమ్మ, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులున్నారు.







ఆపరేషన్ సిందూర్ సక్సెస్‌ను ప్రస్థావిస్తూ ప్రధాని మోదీ నివాసంలో ఆంధ్ర ఎంపీలతో కలిసి అభినందనలు తెలిపిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

# పేదల పాలిట పెన్నిధి సీఎం చంద్రబాబు

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రావణి

పామిడి, (చైతన్యరథం): శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ. 23,98,490 రూపాయల 11వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేదలకు భరోసాగా ఇవ్వడం చాలా సంతోషమని తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యేకు లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.



# రోత రాతల సాక్షికి గుణపాఠం చెబుతాం

## తీవ్ర పరిణామాలుంటాయని డీలర్ సంఘం హెచ్చరిక

అనంతపురం, (చైతన్యరథం): మా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై అభిమానంతో ఫ్లెక్సీలు కట్టుకుంటే, సాక్షి పత్రికకు వచ్చిన బాధ ఏంటో అర్థం కావడంలేదని స్టోర్ డీలర్ సంఘం నాయకులు అన్నారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ వర్గ స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.రాము, తెలుగుదేశం పార్టీ వాల్మీకి బోయ సాధికార సమితి రాష్ట్ర సమితి నాయకుడు మణిరవి వాల్మీకి, డీలర్లు నారాయణస్వామి, శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలకు స్టోర్ డీలర్లతో బలవంతపు వసూళ్లు అంటూ సాక్షి పత్రిక రాసిన వార్తలపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మేము డబ్బులు వసూలు చేసినట్టు మీ వద్ద ఆధారాలు ఉన్నాయా అంటూ నిలదీశారు. ఎవరు చెబితే ఈ వార్తలు రాశారని ప్రశ్నించారు. గత కొన్ని రోజులుగా అర్బన్ ఎమ్మెల్యే పై ఇలా విషం చిమ్ముతున్నారన్నారు. కేవలం ఒక్క దగ్గుపాటిపై మాత్రమే కాకుండా రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా.. ఎమ్మెల్యేలపై ఇలాంటి వార్తలే రాస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వారి అధినేత లిక్కర్స్ స్కామ్‌లో ఇరుక్కుపోయి ప్రజల ముందు దిగజారి పోయారన్నారు. దీనిని కప్పిపుచ్చుకునేందుకు ఎమ్మెల్యేలపై ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గతంలో ఎప్పుడు లేని విధంగా ఎమ్మెల్యే దగ్గుపాటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు నాయకులు కుట్రలు పన్నుతున్నారన్నారు. మా పార్టీలో కూడా కొందరు గోడమీద పిల్లిలా వ్యవహరిస్తూ మీలాంటి వారికి సహకరిస్తున్నారన్నారు. మా పార్టీలో కొందరు నేతలు చేస్తున్న వ్యవహారం మీద ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి నీచపురాతలు మానుకోకపోతే.. సాక్షి పత్రికకు ఎలా బుద్ధి చెప్పాలో మాకు తెలుసునని హెచ్చరించారు. అవసరమైతే పరువు నష్టం దావా వేసేందుకు కూడా సిద్ధం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టోర్ డీలర్లు దలవాయి వెంకటేష్, జయప్రకాష్ బాలా, మహేష్, కులందర్, బాలాజీ, హేమంత్, భరత్, అశోక్ పాల్గొన్నారు.




# పులివెందుల ఉపఎన్నికల్లో వైసీపీ నేతల బెదిరింపులు

## ఎన్నికల అధికారికి కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఫిర్యాదు



పులివెందుల, (చైతన్యరథం): ఉప ఎన్నికలు నిర్వహించడానికి నియమించిన ఎన్నికల సిబ్బందిని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పొచ్చిమిరెడ్డి రవీంద్రనాథ రెడ్డి బెదిరిస్తున్నారని జడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. పులివెందుల జడ్పీటీసీ ఎన్నికలు జరుగుతన్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది విధినిర్వహణలో భాగంగా వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్స్ చేరుకొన్నారని వారిని వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు పీ రవీంద్రనాథ్ రెడ్డి బలవంతం చేరి తమకు అనుకులముగా ప్రవర్తించకపోతే మీ అంతు చూస్తామని బయపెడుతున్నట్లు పోలింగ్ సిబ్బంది తమ దృష్టికి తెచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందువల్ల ఎన్నికల సిబ్బందిని బెదిరిస్తూ భయపెడుతన్న రవీంద్రనాథ్ రెడ్డిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉపఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయండి

## కూటమి శ్రేణులకు మంత్రి మండిపల్లి పిలుపు

ఒంటిమిట్ట, (చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ల ఉపఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పని చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఒంటిమిట్ట తదితర ప్రాంతాల్లో జరిగి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒంటిమిట్ట కల్లా వీధిలో బలిజ సంఘం నాయకులతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో జడ్పీటీసీ ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ఎంతోమంది వైకాపాను వీడి స్వచ్ఛందంగా తెదేపాలో చేరుతున్నారన్నారు. ఒంటిమిట్ట, పులివెందులలో తెదేపా జెండా ఎగురవేస్తామన్నారు. తెదేపా అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి. డీసీఎంస్ చైర్మన్ జయప్రకాష్, నాయకులు అతికారి కృష్ణ, బి, హరిప్రసాద్, యొద్దుల సుబ్బరాయుడు. బాల సుబ్రహ్మణ్యం, కొమరా వెంకట నరసయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, నరసింహులు, వెంకటయ్య, పాల్గొన్నారు. సర్వకాటిపల్లె పంచాయతీ సర్పంచి మాచుపల్లె లక్ష్మీనరసమ్మ భర్త వెంకటరెడ్డి, ఆయన సమీప బంధువు వెంకటసుబ్బారెడ్డితోపాటు మరో 70 కుటుంబాలు మంత్రి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో వైకాపా నుంచి తెదేపాలో చేరారు. అన్నమయ్య తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు. నాయకులు ఎస్వీ రమణ, వీరాంజనేయులురెడ్డి, నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. కూటమి పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలకు ఆర్థికంగా భరోసా అభిస్తుందని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ పరూక్ పేర్కొన్నారు. ఒంటిమిట్టతో ఆయనతోపాటు ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరితో పాటు మరికొంతమంది కీలక నాయకులు ఒంటిమిట్టలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మంత్రి బీసీ జనార్ధనరెడ్డి పేర్కొన్నారు.



# ఉగ్రమురాలతో చేతులు కలిపిన పాక్

**అమెరికా అండతో అసలు రంగు బట్టబయలు - మునీర్ వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ భారత్**



అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్.. అక్కడి నుంచే భారత్‌పై అణు బెదిరింపులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆయన వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఉన్మాద దేశమని దుయ్యబట్టింది. అమెరికా అండ చూసుకుని ఇప్పుడు దాయాది తన అసలు రంగు చూపిస్తోందని మండిపడింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ శాఖ (MEA) దీనిపై ప్రకటన విడుదల చేసింది. "అణ్వాయుధాల వినియోగంపై బెదిరింపులు పాక్‌కు అలవాటేనని ఇలాంటి వ్యాఖ్యలతో (మునీర్ మాటలను ఉద్దేశిస్తూ) ఆ దేశం ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందో అంతర్జాతీయ సమాజం అర్థం చేసుకోవాలి. పాక్ అణ్వాయుధాలపై ఎవరి నియంత్రణ ఉందో దీన్ని బట్టి స్పష్టమవుతోంది. అక్కడ సైన్యం, ఉగ్ర మురాలతో చేతులు కలిపింది. అమెరికా గడ్డపై మునీర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం విచారకరం. అయితే, ఇలాంటి అణు బెదిరింపులకు భారత్ భయపడదు. దేశ భద్రత కోసం ఎలాంటి చర్యలకైనా వెనుకాడబోం" అని విదేశాంగ శాఖ తమ ప్రకటనలో వెల్లడించింది. అంతకుముందు కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నత స్థాయి వర్గాలు కూడా దీనిపై స్పందించాయి. "పాక్, మిలిటరీకి అమెరికా మద్దతిచ్చినప్పుడల్లా.. వారు తమ నిజస్వరూపాన్ని బయట పెడుతూనే ఉంటారు. అక్కడ (దాయాదిని ఉద్దేశిస్తూ) ప్రజాస్వామ్యం లేదని దీన్ని బట్టి చూస్తే తెలుస్తోంది. ఆ దేశాన్ని సైన్యమే నియంత్రిస్తోంది. పాక్ వద్ద ఉన్న అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. అదే జరిగితే ఈ ప్రాంతంతో పాటు ప్రపంచం మొత్తానికి ముప్పు ఎదురైనట్లే' అని భారత ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఫ్లోరిడాలో ఓ కార్యక్రమంలో మాట్లాడిన మునీర్.. భారత్‌పై మరోసారి నోరుపారేసుకున్నారు. తమది అణ్వాయుధ సామర్థ్యం కలిగిన దేశమని, ఒకవేళ భవిష్యత్తులో న్యూదిల్లీ నుంచి తమ అస్థిత్వానికి ముప్పు ఎదురైతే.. తమతో పాటు సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామంటూ ప్రేలాపనలకు దిగారు. మునీర్ అమెరికా పర్యటనకు వెళ్లడం గత రెండు నెలల్లో ఇది రెండోసారి. భారత్‌పై ట్రంప్ సుంకాల భారం మోపుతున్న వేళ మునీర్ అగ్రరాజ్యంలో పర్యటిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

# రతన్ టాటా బతికుంటే సత్వర న్యాయం జరిగేది

**విమాన ప్రమాద మృతుల కుటుంబాలకు అందని పరిహారం - ఎయిర్ ఇండియా యాజమాన్యంపై పెరుగుతున్న అసహనం**



ఎయిరిండియా విమాన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ. కోటి రూపాయల చొప్పున పరిహారం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రమాదం జరిగి మూడు నెలలైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయకపోవడంపై పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. పరిహారం ఇవ్వడంలో జరుగుతున్న జాప్యంపై దాదాపు 65 బాధిత కుటుంబాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న యూఎస్ న్యాయవాది. మైక్ ఆండ్రూస్ విమర్శలు గుప్పించారు. టాటా గ్రూప్ మాజీ ఛైర్మన్ రతన్ టాటా ఉండి ఉంటే పరిహారం విషయంలో ఇంత ఆలస్యం జరిగేది కాదని వ్యాఖ్యానించారు. ఇతరుల పట్ల కరుణతో ఉండే రతన్ టాటా ఇప్పుడు ఉండి ఉంటే బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న మానసిక క్షోభను ఆయన గుర్తించేవారని న్యాయవాది మైక్ ఆండ్రూస్ అభిప్రాయపడ్డారు. తన ఉద్యోగులను సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకునే ఆయన, ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రయాణికులు, విద్యార్థుల కుటుంబాలకు వెంటనే న్యాయం చేసేవారన్నారు. ఓ విమాన ప్రమాద మృతుడి తల్లికి సంబంధించిన పరిస్థితిని ఆండ్రూస్ ప్రస్తావించారు. తన బాగోగులు చూసుకునే ఒక్కగానొక్క కుమారుడు ప్రాణాలు కోల్పోవడంతో ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, మానసికంగా ఆమె అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పుడు ఆమె అవసరాలు ఎవరు తీరుస్తారని ప్రశ్నించారు. గత జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది సేపటికే కూలిపోయిన సంగతి తెలిసిందే. ప్రమాద సమయంలో విమానంలో 242 మంది ఉండగా, ఒక్క ప్రయాణికుడు మినహా అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు టాటాసన్స్ రూ.కోటి చొప్పున పరిహారం ప్రకటించింది. దీంతోపాటు బాధిత కుటుంబాల తక్షణ ఆర్థిక అవసరాలు తీర్చేందుకు వీలుగా రూ.25 లక్షల చొప్పున మధ్యంతర సాయం అందిస్తున్నట్లు తెలిపింది. అయితే ప్రమాదం జరిగి మూడు నెలలు అవుతున్నా పరిహారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని, దానికోసం ఆర్థిక వివరాలు చెప్పాలంటూ తమను బలవంత పెడుతున్నారని ఇటీవల బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. దీనిపై ఎయిరిండియా స్పందిస్తూ.. మృతులతో దరఖాస్తుదారులకు ఉన్న బంధాన్ని తెలుసుకునేందుకే మేం ఆ ప్రశ్నావళిని పంపించామని.. పరిహారం విషయంలో తమకు కొన్ని విధివిధానాలు ఉన్నాయని తెలిపింది.



# కర్ణాటక పర్యాటకుడిపై అడవి ఏనుగు దాడి

**గాయాలతో ఆసుపత్రి పాలైన బాధితుడు**

ఓ పర్యాటకుడిపై అడవి ఏనుగు దాడి చేస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. కర్ణాటకలోని బందీపూర్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో కేరళకు చెందిన ఓ పర్యాటకుడిపై ఏనుగు దాడి చేసింది. పారిపోతున్నా వదలకుండా పర్యాటకుడ్ని ఏనుగు కాళ్లతో తొక్కింది.. అదృష్టవశాత్తు ఆ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. గాయాలపాలైన బాధితుడ్ని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాలతో వైరల్ అవుతోంది.

# నిబంధనలు పాటించని 476 పార్టీలకు ఈసీ షాక్




దిల్లీ: చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై ఈసీ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఇటీవల 334 పార్టీలను రద్దు చేసిన ఈసీ.. తాజాగా రెండో రౌండ్లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో ఏపీ నుంచి 17 పార్టీలు ఉండగా.. తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నట్లు ఈసీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా జాబితాను విడుదల చేసింది.

ఎన్నికల వ్యవస్థను క్లీన్ చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది. 2019 నుంచి ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనైనా పోటీ చేయాలనే ముఖ్యమైన షరతును నెరవేర్చడంలో విఫలమైన రిజిస్టర్డ్ గుర్తింపు లేని రాజకీయ పార్టీలను గుర్తించేందుకు, జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఇందులో భాగంగానే తొలి రౌండ్లో ఆగస్టు 9న 334 పార్టీలను జాబితా నుంచి తొలగించగా.. రెండో రౌండ్ లో మరో 476 పార్టీలను గుర్తించినట్లు వెల్లడించింది. తాము డీలిస్ట్ చేసిన పార్టీలేవీ.. ప్రజాప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 29సీ, 29బీ ఆదాయపన్ను చట్టం-1961, ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ అండ్ ఎలాట్మెంట్) ఆర్డర్ 1968 కింద ఉన్న ప్రయోజనాలను పొందలేవని ఇటీవల ఈసీ

# ఎంపీల కోసం అధునాతన ఫ్లాట్లు

**- ప్రారంభించిన ప్రధాని మోదీ**



పార్లమెంట్ సభ్యుల కోసం కొత్తగా నిర్మించిన 184 ఫ్లాట్లతో కూడిన టైప్7 బహుళ అంతస్తుల భవనాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. దేశ రాజధాని దిల్లీలోని బాబా ఖరక్ సింగ్ మార్గ్‌లో వీటి నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మోదీ, అక్కడ సిందూర్ మొక్కను నాటారు. అనంతరం భవన నిర్మాణంలో పాలుపంచుకున్న కూలీలతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసు కుని.. గ్రూప్ ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొన్నారు. ఎంపీలకు నివాసాల కొరత తీర్చడంలో భాగంగా ఈ నిర్మాణాలు చేపట్టారు. అత్యాధునిక వసతులతో, పర్యావరణ హితంగా ఈ భవనాలను తీర్చిదిద్దారు. ప్రతి ఫ్లాట్ దాదాపు ఐదు వేల చదరపు అడుగుల కార్పెట్ ఏరియాను కలిగి ఉంటుంది. టైప్ 8 భవనాల కంటే ఇవి మరింత విశాలంగా ఉన్నట్లు సమాచారం. ఇందులో ఎంపీల కార్యాలయాలు, సిబ్బంది. వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఉన్నాయి.

# మోదీ భద్రతా బృందంలో మహిళ

**- ఎస్పీజీ నియామకాల్లో వ్యూహం**

**- చరిత్ర సృష్టించిన ఆదాసో కపేసా**



దేశంలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత పొందే ఏకైక వ్యక్తి ప్రధాని మోదీ. స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ ఆయనను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతుంది. ఇటీవల మోదీ బ్రిటన్ పర్యటనలో భాగంగా ఓ ఫొటో వైరలయింది. ప్రధాని వెనుక జబర్దస్తీగా నిలబడిన మహిళ ఎవరనే విషయం ఆసక్తిగా మారింది. ఆమె పేరు అదాసో కపేసా. ఎస్పీజీలో తొలి మహిళా ఆఫీసర్‌గా ఘనత సాధించారు.

**ఆమె గురించి..**

మణిపూర్ సేనాపతి జిల్లాలోని కైబీ గ్రామం అదాసో కపేసా స్వస్థలం. సశస్త్ర సీమా బల్‌లో చేరిన ఆమె ఉత్తరాఖండ్ పిథోడ్‌లోని 55వ బెటాలియన్లో సేవలందించారు.

ఇన్స్పెక్టర్ స్థాయి అధికారిణి అయిన ఆమె ఎస్పీజీలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ఇందులోకి ప్రవేశించ డం ఆషామాషీ వ్యవహారం కాదు. యుద్ధ మెలకు వలు, వ్యూహాత్మక నిఘా, హై సెక్యూరిటీ ప్రోటోకాల్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరు తదితర అంశాల్లో కచ్చి తత్వం కనబర్చిన కపేసా ఇందులో అడుగుపెట్టారు. కఠినమైన ప్రమాణాలతో ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన భద్రతాదళాల్లో ఒకటిగా పేరుపొందిన ఎస్పీజీలో కపేసా ప్రవేశించడం వ్యూహాత్మకం, చరిత్రాత్మకంగానూ భావిస్తు న్నారు. ముఖ్యంగా భద్రతా బలగాల్లో స్త్రీ పురుష భేదం లేదని నిరూపించే ప్రయత్నం చేశారు. 1985లో ఎస్పీజీ ఏర్పాటైనప్పటి నుంచి ఓ మహిళా అధికారిణి ఇందులో విధులు నిర్వర్తించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ప్రధాని బ్రిటన్ పర్యటనలో కపేసా విధుల్లో ఉండటంతో ఆమెపై సోషల్ మీడియాలో ప్రశంసలు కురిశాయి. ఆమె సరికొత్త ఘనత సాధించారని, శక్తికి ప్రతిరూపంగా, ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.

# ఎందుకు భారత్‌పై ద్వేషం, చైనాపై ప్రేమ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న భారత్ వ్యతిరేక చేష్టలు తారాస్థాయికి చేరుతున్నాయి. తనకు తాను 'శాంతి దూత'గా పదేపదే చెప్పుకుంటున్న ట్రంప్.. ఇప్పుడు భారత్‌పై విషం కక్కుతూ, మన దాయాది దేశాలైన చైనా, పాకిస్థాన్‌లపై విపరీతమైన ప్రేమ ఒలకబోస్తూ ఆయా దేశాల్ని దువ్వుతున్నారు. ఇటీవల ప్రపంచ దేశాలపై పెద్ద ఎత్తున ట్రేడ్ టారిఫ్స్ విధించిన అమెరికా అధ్యక్షుడు.. చైనా దగ్గర తన పప్పులు ఉడక్కపోవడంతో చచ్చినట్టు ఆదేశంతో కాళ్లబేరానికి దిగారు. ఇప్పుడు మరింత దిగజారి చైనాపై టారిఫ్స్ తగ్గిస్తూ, భారత్ మీద భారీగా సుంకాలు, జరిమానాలు పెంచుతూ కొత్త డ్రామాకు తెర తీస్తున్నారు. భారత్ – పాకిస్థాన్ యుద్ధాన్ని తానే ఆపానంటూ అనేక సార్లు ప్రకటించుకున్నారు డోనాల్డ్ ట్రంప్. అయితే, భారత్ దీనిని ఖండించడంతో.. మాట మార్చి తన పాత్రేమీ లేదంటూ ఒకటి రెండు సార్లు వివరణ ఇచ్చారు. అయితే, మళ్లీ పాత పాటే పాడుతూ తన వల్లే యుద్ధం ఆగిందంటూ చాలా మార్లు ప్రకటించారు. అయితే ఆపరేషన్ సిందూర్‌ను నిలిపివేసిన ఘనతను ఎప్పుడూ డోనాల్డ్ ట్రంప్‌కు ఇవ్వలేదు భారత్. ఇది ట్రంప్ ఆగ్రహానికి ఒక కారణంగా ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక, తక్షణ కారణంగా రష్యాతో భారత్ నెరుపుతున్న వాణిజ్య సంబంధాల్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లను ఆపాలని ట్రంప్ ఆదేశిస్తున్నారు. భారత్ ఇస్తున్న డబ్బుతోనే రష్యా.. ఉక్రెయిన్‌తో యుద్ధం చేయగలుగుతోం దంటూ ట్రంప్ ఆరోపిస్తున్నారు. దీని వల్లే భారత్ మీద 50శాతం సుంకాలు, జరిమానాలు విధిస్తున్నట్టు చెప్పుకొస్తున్నారు.

భారత్‌ను ఆడిపోసుకుంటూ.. ఇదే సమయంలో చైనాపైన సుంకాలు తగ్గిస్తున్నట్టు రోజుకో రకమైన ప్రకటనలు చేస్తూ ఇప్పు డు చైనా ప్రేమకోసం ఉవ్విళ్లూరుతున్నారు ట్రంప్. మరోవైపు, 'అమెరికా ఫస్ట్' విధానాన్ని హైలైట్ చేస్తూ.. భారతదేశం.. అమెరికా మీద ఎక్కువ సుంకాలు (52% వరకు) విధిస్తోందని, ఇది అమెరికాకు నష్టం కలిగిస్తోందని ట్రంప్ వాదిస్తున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా బ్రిక్స్ – డాలర్ ఆధిపత్యం. భారత్, రష్యా, చైనాలు బ్రిక్స్ దేశాలలో భాగంగా స్థానిక కరెన్సీలలో వాణిజ్యాన్ని పెంచడం.. డాలర్ ఆధిపత్యానికి ముప్పుగా ట్రంప్ భావిస్తున్నారు. ఈ విధానం అమెరికన్ డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తుందని ట్రంప్ ఆందోళన చెందు తున్నారు. దీంతోపాటు, భారత్ – చైనా మధ్య మెరుగవుతున్న దౌత్య సంబంధాలు కూడా ట్రంప్‌కు కంటగింపుగా మారాయి. మరోవైపు, మోదీ చైనా పర్యటన అమెరికాకు సవాలుగా మారిం ది. ఎందుకంటే ఇండో–పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యాన్ని అడ్డుకోవడానికి భారత్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా భావిస్తుంది. అందుకే ఇప్పుడు ప్లేటు మార్చి.. చైనా గురించి 'నేను చైనా ప్రజలను ప్రేమిస్తాను' వంటి కొత్త మాటలు మాట్లాడుతున్నారు ట్రంప్. పనిలో పనిగా పాకిస్థాన్‌తో విపరీతమైన స్నేహం నెరుపుతూ భారత్‌ను ఇరుకున పెట్టే తంత్రాలకు సైతం దిగుతున్నారు ట్రంప్.

## గాజాలో మళ్లీ హింసాత్మక దాడి

### ఐదుగురు అల్‌జజీరా జర్నలిస్టుల మృతి



గాజాలో దాడులు రోజురోజుకు మరింత ఎక్కువవుతున్నాయి. గాజాలోని శిఫా హాస్పిటల్ గేట్ వద్ద జరిగిన ఓ దారుణ ఘటన ఇప్పుడు అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. ఇజ్రాయెల్ మిలిటరీ..జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిలో అల్ జజీరా న్యూస్ ఛానల్‌కు చెందిన ఐదుగురు జర్నలిస్టులు మరణించారు. వారిలో అల్ జజీరా కరస్పాండెంట్లు అనస్ అల్–షరీఫ్, మహమ్మద్ క్రీకెహ్, కెమెరామెన్లు ఇబ్రహీం జహెర్, మొహమ్మద్ నౌఫల్, మొఆమెన్ అలీవా ఉన్నారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛపై తీవ్ర చర్చను తెరపైకి తెచ్చింది.

#### తీవ్రవాది అని..

ఈ దాడి జరిగిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ సైన్యం ఒక ప్రకట న విడుదల చేసింది. అనస్ అల్–షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకున్నామని తెలిపింది. అతను ఒక తీవ్రవాది.. హమాస్‌లో ఒక టెర్రరిస్ట్ సెల్ హెడ్‌గా పనిచేశాడని తెలిపింది. కానీ అనస్ ఒక ప్రముఖ జర్నలిస్ట్ కూడా. అతను గాజాలో జరుగుతున్న సంఘటనలను నిత్యం రిపోర్ట్ చేసేవాడు.అతని చివరి క్షణాల్లో, అతను ఎక్స్‌లో గాజా సిటీపై ఇజ్రాయెల్ బాంబు దాడుల గురించి పోస్ట్ చేశాడు. అతని మరణ సమయంలో తన ఖాతా నుంచి ఒక పోస్ట్ పబ్లిష్ అయ్యింది. దాన్ని అతని స్నేహితుడు పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

#### 200 మంది మీడియా కార్యకర్తలు

అనస్ అల్–షరీఫ్ చివరి పోస్ట్ ఇలా ఉంది. నా ఈ మాటలు మీకు చేరితే, ఇజ్రాయెల్ నన్ను చంపడంలో,నా గొంతు నొక్కడంలో సఫలమైందని తెలుసుకోవాలని పేర్కొన్నాడు.అనస్ తన జీవితాన్ని ప్రజల కోసం, వారి కష్టాలను ప్రపంచానికి చెప్పడానికి అర్పించాడు. అతను జబలియా శరణార్థి శిబిరంలో పెరిగాడు, అక్కడి నుంచి ప్రపంచానికి గాజా నిజాలను చూపించాడు. ఈ దాడి గాజాలో 22 నెలలుగా జరుగుతున్న యుద్ధంలో జర్నలిస్టులపై జరిగిన తాజా దాడి. ఇప్పటి వరకు సుమారు 200మంది మీడియా కార్యకర్తలు ఈ యుద్ధంలో మరణించారని పలు నివేదికలు చెబుతున్నాయి. అల్ జజీరా దీనిని లక్ష్యంగా చేసుకున్న దాడిగా అభివర్ణించింది. వారి ఒక యాంకర్ తన సహోద్యోగుల మరణం గురించి రిపోర్ట్ చేస్తూ కన్నీరు పెట్టుకుంది.

#### సీపీజే, ఇతరుల స్పందన

ఈ ఘటనపై కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ తీవ్రంగా స్పందించింది. ఇజ్రాయెల్ మళ్లీ జర్నలిస్టులను ఉగ్రవాదులుగా అభివర్ణిస్తూ ఎలాంటి నిబంధనలను పాటించకుండా ప్రాణాలను తీస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ నిబంధనలకు వ్యతిరేకమని సీపీజే ప్రతినిధి సారా ఖుదా అన్నారు. ఈ నేపథ్యంలో బాధ్యులపై చర్యలుతీసుకోవాలని కోరారు. ఇజ్రాయెల్, అల్ జజీరా మధ్య సంబంధాలు గతంలోనూ ఉద్రిక్తంగానే ఉన్నాయి. ఈ దాడితో సంబంధాలు మరింత పెరిగాయని చెప్పవచ్చు.

## 456 కోట్ల ఏళ్ల నాటి ఉల్కా శకలం

అట్లాంటా: ఇటీవల అమెరికాలోని జార్జియాలో పడిన ఉల్క.. భూమి కంటే 2 కోట్ల ఏళ్ల పురాతనమైనదని శాస్త్రవేత్తలు గుర్తించారు. జూన్ 26న దూసుకొచ్చిన ఆ ఉల్కా శకలం హెన్రీ కౌంటీలోని మెక్‌డొనౌగ్‌లో ఓ ఇంటి పైకప్పును తాకింది. 'రూఫ్ ఇన్సులేషన్'ను ఛేదించుకుని లోపలికి వచ్చిన దాని ధాటికి నేలపై చిన్న గుంత పడింది. అది 23 గ్రాములే ఉన్నా సూపర్ సోనిక్ వేగంతో భూమిపై దూసుకొస్తున్నప్పుడు వచ్చిన శబ్దం చుట్టుపక్కల ప్రాంతాలకూ వినిపించింది.



### దుబాయిలో 6 మాసాల్లో

## 3,600 మంది ఇస్లాం స్వీకరణ

దుబాయిలో ఈ ఏడాది మొదటి ఆరు నెలల వ్యవధిలో 3,600 మంది ఇస్లాం మతాన్ని స్వీకరించగా, మరో 1300 మంది ఇస్లాం విజ్ఞాన విద్యలో తమ పేర్లను నమోదు చేసుకు న్నట్లు ఇక్కడి ప్రభుత్వం వెల్లడించింది. అంటే సగటున రోజుకు 19 మంది మతాన్ని స్వీకరించారని తెలిపింది. దుబాయి ప్రభు త్వ ఇస్లామిక్ సంస్కృతి, దాన ధార్మిక శాఖ ఆధ్వర్యంలో నడిచే మొహ్మద్ బిన్ రాషేద్ ఇస్లామిక్ సాంస్కృతిక కేంద్రాన్ని ఉటం కిస్తూ.. ప్రభుత్వ అధికారిక వార్తా సంస్థ ఈ మేరకు వివరాలను వెల్లడించింది. ఇస్లాం మహోన్నత విలువలను తెలియజేస్తూ పరమత సహన విలువలను తమ సంస్థ ప్రచారం చేస్తుందని దాని సంచాలకుడు జాసిం అల్ ఖరాజీ చెప్పారు. నాగరికత మధ్య సాంస్కృతిక వారధిగా, ఇస్లాంలోని సహనం, విజ్ఞానం, పరస్పర అవగాహన అంశాలకనుగుణంగా తాము పనిచేస్తున్నా మని తెలిపారు.



## టర్కీని వణికించిన భూకంపం

*- రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదు*

*- పలు భవనాలు నేలమట్టం*

టర్కీని మరోసారి భూకంపం వణికించింది. ఆదివారం సాయంత్రం బలికెసిర్ ప్రావిన్సులో భూప్రకంపనలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.1గా నమోదైంది. బలికెసిర్ ప్రావిన్సులో భూకంపం సంభవించిన సమయంలో 200కిలోమీటర్ల దూరంలోని ఇస్తాంబుల్‌లో కూడా భూమి కంపించింది. దీంతో ప్రజలందరూ భయాందోళనలకు గురయ్యారు. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగులు పెట్టారు. భూకంపం ధాటికి సిందిర్గి పట్టణంలో దాదాపు 16భవనాలు నేలమట్టం అయ్యాయి. శిథిలాల కింద చిక్కుకుని 29 మంది తీవ్రంగా గాయపడగా ఓ యువతి ప్రాణాలు కోల్పోయింది. అధికారులు ప్రస్తుతం శిథిలాలను తొలిగించే పనిలో నిమగ్న మయ్యారు. టర్కీ తరచుగా భూకంపాలకు గురవుతుంటుంది. 2023లో సంభవించిన భారీ భూకంపం కారణంగా దాదాపు 53వేల మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ భూకంపం ధాటికి పురాతన నగరం అంటియోక్ సర్వనాశనమైంది.

## ఈక్వెడార్‌లో కాల్పుల కలకలం

### నైట్‌క్లబ్‌లో 8 మంది మృతి

ఈక్వెడార్‌లో దారుణం చోటుచేసుకుంది. ఓ నైట్‌క్లబ్‌లో కాల్పుల కలకలం చెలరేగింది. ఈ సంఘటనలో 8 మంది మృత్యువాతపడ్డారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే..సాంటా లూసియా టౌన్‌లో గ్యాంగ్ వాయిలెన్స్ బాగా ఎక్కువైపోయింది. ఈ నేపథ్యంలోనే ప్రెసిడెంట్ డేనియల్ నోబోవా గత వారం ఎమర్జెన్సీ ప్రకటించారు. గ్యాంగ్ వాయిలెన్స్‌కు చెక్‌పెట్టాలని భావించారు. అయితే గ్యాంగ్ వాయిలెన్స్ తగ్గకపోగా.. మరింత పెరిగింది. ఆదివారం తెల్లవారు జామున నపోల్స్ నైట్‌క్లబ్ బయట కొంత మంది కస్టమర్లు మందుతాగుతూ ఉన్నారు. ఈ నేపథ్యంలో దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అక్కడినుంచి పారిపోయారు. ఈ కాల్పుల్లో ఏడు మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ చనిపోయారు. మిగిలిన ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. చనిపోయిన వారిలో నైట్ క్లబ్ ఓనర్ జార్జ్ ఉర్బ్యిజో, మేయర్ సోదరుడు కూడా ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు గల కారణాలు ఏంటో పోలీసులకు ఇంకా తెలియరాలేదు. కాగా, 2025 సంవత్సరం మొదలైన నాటినుంచి ఇప్పటి వరకు ఏకంగా 4,619హత్యలు జరిగాయి. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈసంవత్సరం 47శాతం పెరిగాయి. 2023 నుంచి హత్యలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతీ ఏడాది హత్యలు పెరుగుతూ పోతున్నాయే తప్ప తగ్గటం లేదు.

### కాల్పుల్లో గాయపడిన కొలంబియా అధ్యక్ష అభ్యర్థి మృతి



కొలంబియా సెనేటర్, ప్రతిపక్ష కన్జర్వేటివ్ డెమో క్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి మిగ్యుల్ ఉరిబ్ టర్బే(39) మరణించినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన సోమవారం మృతిచెందినట్లు సమాచారం. జూన్‌లో బహిరంగ ప్రదేశంలో ప్రచార కార్యక్రమంలో ప్రసంగి స్తుండగా ఓ దుండగుడు వెనుకనుంచి తలపై కాల్పులు జరపగా ఆస్పత్రికి తరలించారు.




# కౌంట్‌డౌన్ మొదలు..
# 'చిన్నస్వామి'కి అనుమతి లభించేనా?

మహిళల క్రికెట్ వన్డే కప్ ప్రారంభోత్సవానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయినప్పటికీ, ఆ కార్యక్రమానికి అతిథ్యమిచ్చే బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంకు అనుమతి లభించే విషయంలో సందిగ్ధత వీడటం లేదు. భారత్, శ్రీలంక రెండు దేశాల సంయుక్త ఆతిథ్యంలో ఈ టోర్నీ జరగబోతోంది. సెప్టెంబర్ 30 నుంచి వరల్డ్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో సోమవారం '50 రోజుల' కౌంట్ డౌన్ కార్యక్రమం జరిగింది. ఇందులో ఐసీసీ అధ్యక్షుడు జైషా, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, మిథాలీ రాజ్ తోపాటు భారత మహిళా జట్టు ప్లేయర్లు పాల్గొన్నారు. భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, జేమీమా రోడ్రిగ్స్, స్మృతి మంధాన, సంజోగ్ గుప్తా తదితరులు హాజరయ్యారు.

ఎనిమిది దేశాలు తలపడే వన్డే ప్రపంచకప్ ప్రారంభోత్సవం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనుంది. గత ఐపీఎల్ ముగిసిన అనంతరం అక్కడ చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనలో పలువురు మృతి చెందటం తీవ్ర విషాదానికి దారి తీసింది. ఈ ఘటనపై విచారణ జరిపిన కమిటీ పెద్ద ఈవెంట్లు నిర్వహించేందుకు 'చిన్నస్వామి' స్టేడియం అనువైనది కాదని నివేదికలో పేర్కొంది.

ఈ నేపథ్యంలో చిన్నస్వామి స్టేడియంలో మహిళల వన్డే ప్రపంచకప్ ప్రారంభోత్సవానికి అనుమతి ఇచ్చే అవకాశాలు లేవని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఒకవేళ అక్కడ సాధ్యం కాని పక్షంలో ప్రారంభోత్సవం ముంబయిలోని వాంఖడే మైదానంలో నిర్వహించాలని బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఈ టోర్నీలో పాల్గొనేందుకు వచ్చే పాకిస్థాన్ మహిళా జట్టు విషయంలోనూ కఠిన ఆంక్షలు ఉండకపోవచ్చు. ఐసీసీ టోర్నీ కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.

**ఈ సారైనా కప్ గెలిచేనా**

1973 నుంచి మహిళా వన్డే ప్రపంచ కప్ జరుగుతోంది. ఇప్పటి వరకు 12 టైటిల్స్‌లో ఒక్క ట్రోఫీని కూడా భారత మహిళా జట్టు దక్కించుకోలేదు. అతిథ్యం ఇవ్వడం మాత్రం ఇది నాలుగోసారి. 2005, 2017లో ఫైనల్‌కు చేరినా అక్కడ నిరాశే ఎదురైంది. ఇప్పుడు మాత్రం కెప్టెన్ హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మపై భారీ అంచనాలే ఉన్నాయి. వరల్డ్ కప్ పోటీలకు బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఇంకా జట్టును ఎంపిక చేయలేదు. సెప్టెంబర్ 30న తొలి మ్యాచ్‌లో సహ ఆతిథ్య జట్టు శ్రీలంకతో టీమ్ ఇండియా తలపడనుంది.

# స్టంప్డ్.. కిర్మాణి ఆత్మకథ ఆవిష్కరణ




భారత జట్టు మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణి ఆత్మకథ 'స్టంప్డ్'ను ఆదివారం హైదరాబాద్‌లో క్రికెట్ ప్రముఖుల సమక్షంలో ఆవిష్కరించారు. 1983 ప్రపంచకప్ ఫైనల్ హీరో మొహిందర్ అమర్నాథ్, కిర్మాణి, మహ్మద్ అజహరుద్దీన్, మహ్మద్ సిరాజ్, శివలాల్ యాదవ్, భారత ఫుట్‌బాల్‌మాజీ ఆటగాడు షబ్బీర్ అలీ, రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దిగ్గజ ఆటగాళ్లు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, కృష్ణమాచారి శ్రీకాంత్, వీవీఎస్ లక్ష్మణ్ వర్చువల్‌గా పాల్గొని సందేశాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి ప్రపంచ క్రికెట్ వరకు కిర్మాణితో కలిసి ఆడాన్నాడు. ఎన్నో విదేశీ పర్యటనలకు వెళ్లాం. కిర్మాణి లాంటి మంచి మనిషిని నేను చూడలేదు. అతని వికెట్ కీపింగ్ నైపుణ్యం అద్భుతం. ఎలాంటి అయోమయం, గందరగోళం ఉండదు. కిర్మాణి, అజహర్, శివలాల్ అందరం కలిసి ఆడాం. ఇటీవలి ఇంగ్లాండ్ సిరీస్‌లో అద్భుతంగా ఆడిన సిరాజ్‌కు, భారత జట్టుకు అభినందనలు. ఆటగాళ్లంతా గొప్పగా ఆడారు. భారత జట్టు పట్ల గర్వంగా ఉంది. నా దృష్టిలో భారత్ 4-0తో గెలవాల్సింది. 2-2తో డ్రాగా ముగించడం కూడా మంచి ప్రదర్శనేనని అమర్నాథ్ తెలిపాడు.

ప్రపంచ క్రికెట్లో అత్యుత్తమ వికెట్ కీపర్లలో కిర్మాణి ఒకడని కపిల్‌దేవ్ ప్రశంసించాడు. అతను తన హీరో అని చెప్పాడు. 70లు, 80లలో కళాత్మక వికెట్ కీపింగ్‌కు కిర్మాణి చిరునామా అని గవాస్కర్ అన్నాడు. డ్రెస్సింగ్ రూంలో అతను ఎన్నో మధురానుభూతుల్ని అందించావాడని తెలిపాడు. కిర్మాణితో కలిసి ఆడడం తన అదృష్టమని అజహర్ అన్నాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్ల బౌలింగ్లో సమర్థంగా వికెట్ కీపింగ్ చేసిన వ్యక్తి కిర్మాణి. అతని కంటే గొప్ప వికెట్ కీపర్ లేడనడంలో సందేహం లేదు. అతనితో కలిసి ఆడటం నా అదృష్టం. కళాత్మక వికెట్ కీపింగ్ నైపుణ్యం అతని సొంతం. ఈ కార్యక్రమంలో సిరాజ్‌తో ఫొటో తీసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. ఇంగ్లాండ్‌లో అతను అద్భుత ప్రదర్శన ఇచ్చాడు. మీ హైదరాబాదీ అదరగొడుతున్నాడని చాలామంది అన్నారు. సిరాజ్.. కపిల్ లాంటోడు. బాడీ బిల్డింగ్ చేసి కండలు పెంచడం కాదు.. ఒంట్లో దమ్ముండాలని నిరూపించాడు. కపిల్ కూడా అంతే. ఒక్కో స్పెల్లో 20-22 ఓవర్లు వేసేవాడు.

సిరాజ్‌ది కూడా అలాంటి ఫిట్‌నెస్సే అని అజహర్ వివరించాడు. సిరాజ్ మాట్లాడుతూ భారత జట్టు 1983 ప్రపంచకప్ గెలిచినప్పుడు నేను పుట్టలేదు. కాని కిర్మాణి వికెట్ కీపింగ్ నైపుణ్యం గురించి చాలామంది చెప్పారు. కిర్మాణి ఎంతోమందిలో స్ఫూర్తి నింపాడు. అందులో నేనూ ఒకడిని.. వికెట్ల వెనుక కిర్మాణి నైపుణ్యానికి తిరుగులేదు. అతని నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతా. భారత క్రికెట్‌కు కిర్మాణి అందించిన సేవలకు కృతజ్ఞతలు అని పేర్కొన్నాడు.

# బుమ్రా ఐదు టెస్ట్‌లూ ఆడిఉంటే సిరీస్ గెలిచేవాళ్లం




ఇంగ్లాండ్‌తో ఇటీవల జరిగిన సిరీస్‌లో భారత స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వకుండా అన్ని మ్యాచ్‌ల్లో ఆడించి ఉంటే సిరీస్ గెలిచేవాళ్లమని టీమిండియా మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్‌సర్కార్ అభిప్రాయపడ్డాడు. టెండూల్కర్- అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమ్ ఇండియా మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరిగింది. భారత్ ఈ సిరీస్‌ను 2-2తో సమం చేసుకోగలిగింది. పనిభారం కారణంగా జస్‌ప్రీత్ బుమ్రా కేవలం మూడు టెస్టులు మాత్రమే ఆడగలిగాడు. ఈ మ్యాచుల్లో 14 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే రెండుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అయితే దురదృష్టవశాత్తు ఆ మ్యాచుల్లో టీమ్ ఇండియా ఓటమి చవిచూసింది.

ఈ నేపథ్యంలో ఓ పాడ్‌కాస్ట్‌లో వెంగ్‌సర్కార్ మాట్లాడుతూ బుమ్రా అన్ని మ్యాచ్‌లూ ఆడి ఉంటే టీమ్ ఇండియా కచ్చితంగా సిరీస్ ను కైవసం చేసుకొని ఉండేదన్నాడు. ఐపీఎల్‌లో చేసిన పరుగులు, తీసుకున్న వికెట్లకు అంత ప్రాధాన్యత ఉండదన్నారు. ఈ టెస్ట్ సిరీస్లో మహమ్మద్ సిరాజ్ పోరాట పటిమను క్రికెట్ అభిమానులు అస్సలు మరిచిపోరు. అలాగే శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్‌టన్ సుందర్‌ల ప్రదర్శనను అందరూ గుర్తు పెట్టుకుంటారు. బుమ్రా అన్ని టెస్ట్ మ్యాచ్లు ఆడి ఉంటే.. టీమ్ ఇండియా కచ్చితంగా ఈ సిరీస్ ను కైవసం చేసుకుని ఉండేదని దిలీప్ వెంగ్ సర్కార్ విశ్లేషించాడు.

తానే టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్ అయితే.. బుమ్రా విషయంతో అతడి ప్రణాళిక ఎలా ఉండేదో వివరించాడు.. 'నేను ఒక వేళ టీమ్ ఇండియా చీఫ్ సెలెక్టర్‌ని అయితే ఐపీఎల్ ఫ్రాంఛైజీ ముంబయి ఇండియన్స్ యజమాని ముఖేశ్ అంబానీతో.. బుమ్రా విషయమై మాట్లాడి ఉండేవాణ్ని. ఇంగ్లాండ్ సిరీస్ కారణంగా బుమ్రా.. ఐపీఎల్లో ఆడలేదని, ఆడినా చాలా తక్కువ మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని చెప్పి ఒప్పించేవాణ్ని. నాకు తెలిసి నా ప్రతిపాదనకు వారు అంగీకరించేవారని వెంగ్ సర్కార్ అన్నాడు.

అలాగే ఈ విషయంలో ఆయన బుమ్రాకు మద్దతుగా నిలిచాడు. ఈ సిరీస్‌లో తక్కువ మ్యాచ్లు ఆడినందుకు మనం బుమ్రాను నిందించలేం. ఎందుకంటే అతడి వెన్నుకు శస్త్రచికిత్స జరిగింది.. దేశంపై అతడికున్న నిబద్ధతనూ మనం ప్రశ్నించలేం. అతడు భారతజట్టుకు ఆడిన ప్రతిసారీ తన బెస్ట్ ఇచ్చే ప్రయత్నం చేస్తాడు. విశ్రాంతి తర్వాత బుమ్రా పూర్తి ఫిట్‌గా తిరిగి వస్తాడని ఆశిస్తున్నానని దిలీప్ వెంగ్ సర్కార్ పేర్కొన్నాడు.

**హేడెన్‌కు చురకలు**

ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్, టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్‌కు మధ్య అయిదో టెస్ట్ మ్యాచ్‌కు ముందు వివాదం జరిగిన విషయం తెలిసిందే. దీనిపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హెడెన్ స్పందిస్తూ గంభీర్‌ను తప్పుబట్టాడు. గౌతమ్ గంభీర్ మరింత మెరుగైన భాష వాడి ఉండాల్సిందన్నాడు. ఈ విషయంలో దిలీప్ వెంగ్సర్కార్.. గౌతమ్ గంభీర్ కు తన పూర్తి మద్దతు తెలిపాడు. టీమ్ ఇండియా ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్‌కు పిచ్‌కు పరిశీలించే హక్కు కచ్చితంగా ఉంటుంది. భారత్‌లో గనక ఇతర దేశాల జట్లు పర్యటిస్తే.. వారి కెప్టెన్లు, కోచ్‌లు మాత్రమే కాదు.. జట్టు మొత్తం పిచ్‌కు పరిశీలిస్తుంది. అంతెందుకు ఆయా దేశాల మీడియాలు కూడా మ్యాచ్‌కు ముందు పిచ్‌కు తనిఖీ చేస్తాయి. అప్పుడు వారికి ఎవరూ ఎలాంటి అభ్యంతరం తెలపరు. మరి మేం ఇంగ్లాండ్ లో ఆడుతున్నప్పుడు రూల్స్ ఎలా మారతాయని మ్యాథ్యూ హెడె న్‌కు వెంగ్‌సర్కార్ చురకలంటించాడు.

# రోహిత్ కొత్త లంబోర్గిని కారు నెంబర్ ప్రత్యేకతలు



భారత వన్డే జట్టు సారథి రోహిత్ శర్మ ఇటీవల ఓ కొత్త కారును కొనుగోలు చేశాడు. అది లంబోర్గిని కంపెనీకి చెందిన ఉరుస్ మోడల్. ప్రస్తుతం ఆ కారు నంబర్ '3015' నెట్టింట వైరల్ గా మారింది. ఆ నంబర్‌కు ఉన్న స్పెషల్ ఏమిటంటూ అభిమానులు విపరీతంగా శోధించి ఆ నంబర్ వెనుక ఉన్న సీక్రెట్‌ను తెలుసుకున్నారు. లంబోర్గిని ఉరుస్ కారు కోసం రోహిత్ తీసుకున్న నంబర్ 3015. ఈ అంకెలను కలిపితే 9 వస్తుంది. అలాగే 30, 15 కలిపితే 45 వస్తుంది. అంటే రోహిత్ శర్మ జెర్సీ నంబర్ కూడా ఇదే. ఇక్కడ మరో ప్రత్యేకత ఉంది. డిసెంబర్ 30న రోహిత్ కుమార్తె సమైరా బర్త్‌డే. ఇక నవంబర్ 15న కుమారుడు అహాన్ పుట్టినరోజు. అందుకే రోహిత్ ఇలా కారు నంబర్‌ను తీసుకున్నాడని అభిమానులు డీకోడ్ చేశారు. పాత కారు నంబర్ 264.. అది వన్డేల్లో అతడి అత్యధిక స్కోరు కావడం గమనార్హం. ఈ లంబోర్గిని ఉరుస్ కారు ధర రూ.4.57 కోట్లు అని తెలుస్తోంది.

కాగా చివరిసారిగా రోహిత్ శర్మ భారత్ తరఫున ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. వచ్చే అక్టోబర్‌లో ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ జరగనుంది. టీ20లు, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చిన రోహిత్ వన్డే ఫార్మాట్‌లో మాత్రం కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే అతడి ముందున్న లక్ష్యం. మరోవైపు మేనేజ్‌మెంట్ మాత్రం దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని సూచించింది. ఇప్పుడు రోహిత్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడనేది ఆసక్తికరంగా మారింది.

# కూలీ సర్‌ప్రైజ్..



సోషల్ మీడియా వేదికగా 'కూలీ' హల్‌చల్ సృష్టిస్తోంది. రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. ఇప్పటికే పాటలు, ప్రత్యేక వీడియోలు పంచుకున్న టీమ్ ఇప్పుడు విడుదలకు ముందసాక సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఇటీవల జరిగిన ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ఓటీటీలోకి తీసుకొచ్చింది. చెన్నై వేదికగా కూలీ ఆడియో లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఆ కార్యక్రమాన్ని సన్ నెక్స్ట్ ఓటీటీ వేదికగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇది స్ట్రీమింగ్ అవుతోంది. ఇందులో రజినీకాంత్ సరదా ప్రసంగంతో పాటు ఇతర అగ్రతారలు పంచుకున్న విశేషాలను, అనిరుధ్ పెర్‌ఫార్మెన్స్‌ను జశీశీఱవ ఖఱశీఃముంప్రవం పేరుతో అప్లోడ్ చేశారు. ఇక సౌబిన్ షాహిర్ వేసిన మోనికా డ్యాన్స్ కూడా ఇందులో చూపించారు.

లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్గా 'కూలీ' తెరకెక్కింది.. నాగార్జున, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్ షాహిర్, మహేంద్రన్, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. 'కూలీ'తో లోకేష్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్రీ బుకింగ్స్‌లోనే ఈ సినిమా రికార్డులు సృష్టిస్తోంది. సినిమా విజయంపై చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. మరోసారి తెరపై రజినీకాంత్ మ్యాజిక్ చూస్తారని దర్శకుడు హామీ ఇచ్చారు..

# అది చిన్న నిర్మాతలకు భారం



ఇక ప్రాతిపదిక లేకుండా సినీ కార్మికులందరికీ 30 శాతం వేతనాల పెంపు డిమాండ్‌ను పలువురు చిన్న నిర్మాతలు వ్యతిరేకించారు. సినీ కార్మికులకు 30 శాతం వేతనం పెంపు డిమాండ్‌పై తెలుగు సినీ పరిశ్రమలో కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పలువురు చిన్న నిర్మాతలు మీడియా సమావేశంలో పాల్గొని, తమ కష్టాలు వివరించారు. వంశీ నందిపాటి, బెన్నీ, అనురాగ్, చైతన్య, రాజేశ్ దండా, మధుర శ్రీధర్, శరత్ చంద్ర, ధీరజ్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పెద్ద నిర్మాతలతో పోలిస్తే చిన్న నిర్మాతల కష్టాలు వేరని ప్రొడ్యూసర్ ఎస్కేఎన్ పేర్కొన్నారు. ఓ ప్రాతిపదిక లేకుండా అందరికీ ఒకేలా వేతనం పెంచాలనే డిమాండ్‌పై ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ.. సినీ కార్మికులు 30 శాతం వేతనం పెంపు కోరుతున్నారు. మరి, థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? అలా చేస్తే 30 శాతం, 40 శాతం కాదు 50 శాతం పెంచుతాం. ఆర్థికంగా నిర్మాతలకు చాలా సమస్యలుంటాయి. 2022లో.. ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఒప్పందం మేరకు.. 25 శాతం తగ్గించి ఇవ్వమని చిన్న నిర్మాతలకు ఫెడరేషన్ చెప్పింది. కానీ, ఆ నిబంధనను యూనియన్లు పాటించట్లేదు. ప్రస్తుతం సినీ వ్యాపారం బాగోలేదు. ఓ ప్రాతిపదిక లేకుండా అందరికీ వేతనం పెంచి ఇవ్వాలంటే కష్టం. మేం పాన్ ఇండియా స్థాయి సినిమాలు నిర్మించడం లేదు. టికెట్ ధరల పెంపులాంటివి చిన్న నిర్మాతలకు వర్తించవు. మా కష్టాలు వేరు అని ఆవేదన వ్యక్తం చేశారు.

డైరెక్టర్స్ అసోసియేషన్ కు అవసరం వచ్చినప్పుడు మేం తోడుగా నిలిచాం. దర్శకులు, నిర్మాతలు ఒక తాటిపై నిలిస్తేనే సినిమా పరిశ్రమ బాగుంటుంది. నిర్మాతల పక్షాన ఉండేదెవరు? నాకు నచ్చిన వారితో నేను సినిమా నిర్మించుకుంటా. మా యూనియన్ వారినే తీసుకోవాలి అని అనడానికి మీరెవరు? ఎక్కడా లేని సిస్టమ్ ఇక్కడే ఉంది. అప్పు చేసి మరీ సినిమాలు చేస్తుంటాం. ఇప్పటికే ఎన్నో సమస్యల్లో ఉన్నామని ఎస్కేఎన్ పేర్కొన్నారు.

నిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ కార్మికులకు 30 శాతం వేతనం ఒకేసారి పెంచడం మాకు కష్టం. మేం ఇక్కడ ఆనందంగా లేం. డబ్బింగ్ సినిమాల విడుదల, ఓటీటీ విడుదల విషయంలోనూ ఇబ్బందులు పడుతున్నాం. యూనియన్లు.. తమ సభ్యులకు ఓ విధంగా, యూనియన్‌లో లేనివారికి మరో విధంగా పేమెంట్స్ ఇస్తున్నాయి. మరి ఇదేం న్యాయం? చిన్న సినిమాలు బాగుంటేనే పరిశ్రమ బాగుంటుందని ఎర్కొన్నారు..

మధుర శ్రీధర్ మాట్లాడుతూ ఇటీవల నా సినిమాకి సంబంధించిన ఒక చిన్న సన్నివేశం తెరకెక్కించాల్సి వచ్చింది. యూనియన్ రూల్స్ పాటించడం వల్ల దాదాపు 80 మందితో పని చేయించాల్సి వచ్చింది. ఐదారుగురితో పూర్తయ్యే సీన్ అది. అంతమందిని నేనెందుకు భరించాలి? నేను అనుకున్న బడ్జెట్లో నాకు నచ్చిన కథను చెప్పలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశాడు. .

చైతన్య మాట్లాడుతూ మాకు నచ్చిన వారితో మేమెందుకు సినిమాలకు పని చేయించుకోకూడదు.వేతనం పెంపు అన్నది నిర్మాత ఇష్టం. హీరోలకు ఇస్తున్నాం కదా. వేతనం ఇవ్వకుండా మేం పని చేయించు కోవట్లేదు కదా. కొవిడ్ తర్వాత.. లాభాలు ఆర్జించిన ఒక్క నిర్మాతనైనా చూపించ గలరా? నిర్మాతలెవరూ హ్యాపీగా లేరని స్పష్టం చేశారు.

# ఈడీ విచారణకు రానా



నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో నటుడు రానా దగ్గుబాటి సోమవారం హైదరాబాద్‌లో ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు రావాలని ఇటీవల రానాకు ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌ల నుంచి తీసుకున్న పారితోషికం, కమీషన్లపై నటుడిని ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో గతంలో విచారణకు రావాలని ఈడీ నోటీసులు జారీ చేసినప్పటికీ.. ముందస్తు బిజీ షెడ్యూల్ ఉన్న నేపథ్యంలో రానా కొంత సమయం కోరారు. అందుకు దర్యాప్తు సంస్థ అంగీకరించి ఆగస్టు 11న హాజరుకావాలని సమన్లు ఇచ్చింది. ఇక, ఇప్పటికే ఈ కేసులో నటులు ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ప్రకాష్ రాజ్‌ను 6 గంటలు, విజయ్ దేవరకొండ ను 4 గంటలపాటు విచారించారు. ఇక ఈ నెల 13న విచారణకు రావాలని మంచు లక్ష్మికి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

# తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ కృతజ్ఞతలు

తెలంగాణ ప్రభుత్వానికి నటుడు ఎన్టీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన, హృతిక్ రోషన్ ప్రధానపాత్రల్లో నటించిన 'వార్ 2' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్ లో ఆదివారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. అభిమానుల సందడి మధ్య ఆ వేడుక విజయవంతమైంది. తెలంగాణ ప్రభుత్వ సహకారం వల్లే ఈవెంట్ ప్రశాంతంగా జరిగిందని ఎన్టీఆర్ సోమవారం కృతజ్ఞతలు తెలిపారు. వేదికపై ఈ విషయం చెప్పడం మర్చిపోయినందుకు క్షమాపణ తెలిపారు. వేదికపై ఒక ముఖ్యమైన విషయం గురించి చెప్పడం మర్చిపోయినందుకు క్షమించాలి. నా 25 సంవత్సరాల సినీ కెరీర్‌ను అభిమానులతో పంచుకునే ఆనందంలో ఈ తప్పు జరిగింది. ఈ ఈవెంట్‌కు సహకారం అందించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అలాగే హైదరాబాద్ పోలీస్ డిపార్ట్ మెంట్ వారందరికీ నా కృతజ్ఞతలు. మీ అందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నాను. మీరు చాలా సహకారం అందించారు. అభిమానులను ఎంతో బాధ్యతగా చూసుకున్నారు. వారి ఆనందానికి మీరు కూడా కారణమయ్యారని అంటూ ఎన్టీఆర్ ధన్యవాదాలు చెప్పారు.



అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో 'వార్ 2' యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది. కియారా అద్వానీ కథానాయిక. ఎన్టీఆర్ ఈ సినిమాతో బాలీవుడ్‌లో రంగప్రవేశం చేస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు రెట్టింపు చేశాయి. తాజాగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లోనూ ఎన్టీఆర్ ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. అభిమానులను ఉద్దేశించి ఎమోషనల్ స్పీచ్ ఇచ్చారు. "ఎవరెన్ని కామెంట్స్ చేసినా 'వార్2' బొమ్మ అదిరిపోతుంది. సినిమాలో ట్విస్టు ఉన్నాయి. దయచేసి బయట పెట్టకండి. ఇది హిందీ మూవీనే కాదు.. తెలుగు సినిమా కూడా" అంటూ తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.



## నవ్వులు పూయించిన సుందరకాండ ట్రైలర్

నారా రోహిత్ హీరోగా వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన సినిమా 'సుందరకాండ' ట్రైలర్ నవ్వులు పూయించింది. శ్రీదేవి విజయ్‌కుమార్, వ్రితి వాఘని హీరోయిన్లు. ఈ నెల 27న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను చిత్ర బృందం సోమవారం విడుదల చేసింది. హీరో పెళ్లి కష్టాలు ప్రధానంగా తీర్చిదిద్దిన ట్రైలర్‌లో నవ్వులే నవ్వులు. హీరో పరిస్థితిని వివరించే ర్యాప్ సాంగ్ అలరించేలా ఉంది.

## మాస్ జాతర టీజర్

కథానాయకుడు రవితేజ నుంచి రానున్న 75వ చిత్రం 'మాస్ జాతర'. భాను భోగవరపు దర్శకుడిగా పరిచయ మవుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయిక. ఆగస్టు 27న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం తాజాగా టీజర్‌ను విడుదల చేసింది. ఇందులో రవితేజ పోలీస్ పాత్రలో నాకంటూ ఓ చరిత్ర ఉంది.. అంటూ మాస్ డైలాగులతో అలరిస్తూ కనిపించారు. రవితేజ పంచ్ డైలాగ్‌లు, యాక్షన్ సీన్లు ఆకట్టుకునేలా ఉన్నాయి.